నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 13, జనవరి 2023 16 పేజీలు





## కంటి వెలుగు శిబిరాలు పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



2లో...

## సబ్సిడీ గొర్రెల పంపిణీలో.. జాప్యం

రెండవ విడతలో యూనిట్ ధర పెంచిన ప్రభుత్వం

బ్యాంకుల్లో తమ వాటాగా డిపాజిట్ చేసిన లబ్ధిదారులు



నడిగూడెం, ప్రభాతవార్త : గొల్ల, కురుమ వర్గాల వారి అభ్యున్నతికోసం వృత్తిపరంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటి విడత విజయవంతంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసింది. రెండవ విడత మాత్రం సమర్ధవంతంగా అమలు చేయకపోవడంతో గొర్రెల పంపిణీకి గొర్రెల కాపరులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. గొర్రెల కాపరుల సొసైటీలు చెల్లించాల్సిన వాటా ధనం బ్యాంకుల్లో డిపాజిట్ చేసి పంపిణీకి ఎదురుచూస్తున్నారు.

రాష్ట్రంలో రెండవ విడతగా వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే గొర్రెలను పంపిణీ చేసినట్లు సమాచారం. మొదటి విడత గొర్రెల యూనిట్ విలువ తక్కువగా ఉండగా రెండవ విడతలో గొర్రెల యూనిట్‌ల ధరను పెంచారు. దీంతో గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులపై మరింత భారం



2లో..

## సంక్రాంతి రద్దీ



సంక్రాంతి నేపథ్యంలో పల్లెబాట పట్టిన పట్టణ ప్రజలు

రాకపోకలను సులభతరం చేసిన పోలీసులు

చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త

హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో గురువారం కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. శుక్ర, శనివారాల్లో బోగి, సంక్రాంతి పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు.

## సంతలో సౌకర్యాలు కరువు

రోడ్లపైనే సరుకులు అమ్ముకుంటున్న వ్యాపారస్థులు

వేలం పాట ద్వారా మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం

వసతుల కల్పనలో పాలకవర్గం విఫలం



తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గంలోని అని న్న మండలాల్లో వారాంతపు సంతను వారంలో ఒకరోజు నిర్వహిస్తుంటారు. ఈ సంతకు సాధారణంగా ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. సంతలోకి వెళ్లి వారానికి సరిపడే కూరగాయలు, సరుకులు మొత్తం ఒక్కరోజే కొనుగోలు చేసుకుంటారు, కానీ ప్రజలకు ఆ సంతలో కనీస వసతులు కరువయ్యాయి.

దీంతో వ్యాపారస్థులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతునా న్నరు. తుంగతుర్తి

2లో...

## వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలి

ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త

తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ పై గురువారం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిధిగా, జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే



2లో...

# సబ్సిడీ గొర్రెల పంపిణీలో జాప్యం

(మొదటి పేజీ తరువాయి..)

పడింది. అయినప్పటికీ రెండవ విడత కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం 2017, జూన్ 20న సిద్దిపేట జిల్లా కొండపాకలో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. మొదటి విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలుగా నిర్ణయించారు. 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. 25 శాతం లబ్దిదారుడు చెల్లించారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య అమలు చేస్తుంది. 18 సంవత్సరాలు నిండిన వారు ఈ పథకం కింద గొర్రెలు పొందేందుకు అర్హులు. ఒక్కొక్క యూనిట్‌లో 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేలును గొర్రెల కాపరుల సొసైటీ సభ్యులకు మొదటి విడతగా అందజేశారు. 2018, మార్చి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 1.30 కోట్లు గొర్రెలు పంపిణీ చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. రెండవ విడత పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షల నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31.250లు చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్దిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదవశాత్తు గొర్రె మరణిస్తే ఒక్కొక్క గొర్రెకు రూ. 5 వేలు, ఒక్కొక్క పొట్టేలుకు రూ. 7 వేలు భీమా కింద చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయించింది. రెండవ విడతలో గొర్రెల పంపిణీకి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో గొల్ల, కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసంలో భాగంగా 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను కూడా సరఫరా చేస్తున్నారు. గొల్ల కురుమలు వృత్తులలో సాధికారత కల్పించడం ద్వారా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ఆచరణలో సమర్థవంతంగా కార్యరూపం దాల్చడం లేదు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఒకడుగు ముందుకేసి పథకం అమలుకు నగదు బదిలీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గాన్ని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఎన్నికలకు ముందే కొందరి గొల్ల కురుముల బ్యాంకు ఖాతాల్లో నగదు బదిలీ ప్రక్రియ జరిగినట్లు సమాచారం. ఉప ఎన్నికల కోడ్‌కు ముందే నగదు బదిలీ చేసిన ప్రభుత్వం రెండవ విడతలో నగదు బదిలీ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఈ క్రమంలో గొల్ల, కురుమలు రెండవ విడతలో తమ వాటాగా పైకాన్ని బ్యాంకుల్లో డిపాజిట్ చేసినందున వెంటనే సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

# పంతంగి టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జాం

(మొదటి పేజీ తరువాయి..)



హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి టోల్ ప్లాజా వద్ద ఫాస్టాగ్‌లు సిరిగ్గా పనిచేయకపోవడంతో వాహన దారులు కొంత జాప్యం చోటు చేసుకుంది. పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని పట్టణంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు.

# సంతలో సౌకర్యాలు కరువు

(మొదటి పేజీ తరువాయి..)



నియోజకవర్గంలో తిరుమల గిరి సంత దాదాపుగా జిల్లాలోనే పెద్ద సంతగా చెప్పుకోవచ్చు. ఈ సంత సూర్యపేట, జనగామ రహదారి పక్కకు ఆనుకొని ఉండటంతో ప్రతి బుధవారం సంత నిర్వహిస్తుంటారు. ఈ సంతలో కూరగాయలతోపాటు నిత్యావసరస రుకులు, పండ్లు వి క్రయిస్తుంటారు. తోపుడుబండ్లు రోడ్డుపైనే పెట్టి అమ్ముకందారులు అమ్ముతుండటంతో ఒక్కొక్క సారి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉంటున్నాయి.

**నియోజకవర్గంలో రోడ్లపైనే కూరగాయల అమ్మకాలు..**

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో బుధవారం అర్వపల్లిలో, మంగళవారం తుంగతుర్తి, నూతనకల్ మండలాల్లో శుక్రవారం మద్దిరాలలో, శనివారం వారాంతపు సంతలు నిర్వహిస్తుంటారు. ఒక్కొక్క సంతలో పశువులు, మేకలు, కూరగాయలు అమ్ముకోవడానికి వేలంపాట వేయడంతో గ్రామపంచాయితీకి, మున్సిపాల్టీకి లక్షలాది రూపాయల ఆదాయం సమకూరుతుంది. కానీ సంతలో సౌకర్యాలు శూన్యం, కూరగాయలు అమ్ముకునే వారికి ప్రత్యేక షెడ్లు లేక రోడ్లపైనే అమ్ముతున్నారు. అదేగాకుండా తోపుడు బండ్లు, ఆటోలలో రోడ్లపైన పెట్టి వి క్రయిస్తున్నారు. వేసవిలో సరే.. కానీ వర్షాకాలంలో అమ్ముకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలువచ్చిన పుడు కూరగాయలు కొట్టుకుపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పశువులు, మేకలు అమ్ముకోవడానికివచ్చిన రైతులకు పశువులు తాగడానికి కనీసం నీటి తొట్టిలు లేని దుస్థితి ఉంది. అదేగాకుండా మనుషులకు కూడా తాగునీరు లేక ప్రజలకు, వ్యాపారస్థులకు, మూత్రశాలలు లేక ఇబ్బదులు పడుతున్నారు. ఇదిలా ఉంటే సంతకు అనువైన స్థలాలు లేకపోవడంతో రోడ్లపైనే నిర్వహిస్తుండటంతో ఆయా మండలకేంద్రాలలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.

అదేగాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. గ్రామ పంచాయితీలకు సంత వలన ఆ దాయం పుష్కలంగా ఉన్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు స్పందించి సంతలో మెరుగైన వసతులు కల్పించాలని కోరుతున్నారు. ఇదేగాకుండా తిరుమలగిరి సంతలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గతంలో దాదాపు 20 నుండి 30 సెల్‌లు దొంగలు కొట్టేసిన సంఘటనలు ఉన్నాయి.అదే గాకుండా ఈ వారాంతపు సంతలో దొంగనోటు కూడా చలామణి అవుతున్న సంఘటనలు ఎదురయ్యాయి.వీటన్ని టికీ కారణం ప్రత్యేక పోలీసులు నిఘా ఏర్పాటు చేయకపోవడమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**సంతకు వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలి..**

**– తాటిపాముల, బందెల రవి**

సంతకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కలించి మహిళకు ప్రత్యేకంగా మూత్రశాలలు ఏర్పాటు చేయాలి. పంచాయితీ, మని న్సిపాల్టీ పాలకవర్గాలు వెంటనే స్పందించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**నీటి తొట్లు ఏర్పాటు చేయాలి..**

**– వెలిశాల శ్రీశైలం**

వారాంతపు సంతకు పశువులను, మేకలను అమ్ముకోవడానికి, కొనడానికి వివిధ ప్రాంతాల నుండి వస్తారు. పశువులు తాగడానికి ప్రత్యేక నీటి తొట్లను ఏర్పాటు చేయాలి. కానీ ఎక్కడా ఎలాంటి సౌకర్యాలు లేవు. ఇప్పటికైనా నీటితొట్లు సంతలో ఏర్పాటు చేసి, కూరగాయల విక్రయదారులకు ప్రత్యేకంగా రేకుల షెడ్లు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

చిరుమర్తి మాట్లాడుతూ దేవాదాయ శాఖ అధికారులు సుదీర్ఘ కాలంగా నిర్వహిస్తున్న కళ్యాణ మండపం పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో అసలు కళ్యాణం ఎక్కడ నిర్వహిస్తారని ఆలయ అధికారులను ప్రశ్నించారు. ఈ నెల 28 నుండి వారం రోజుల పాటు చెర్వుగట్టులో బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏర్పాట్లపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, నిర్వహణ తీరుపై, సమావేశం నిర్వహించారు. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన కళ్యాణ కార్యక్రమం కళ్యాణ మండపం వద్ద జరగాల్సి ఉండగా ప్రస్తుతం అభివృద్ధి పనులలో భాగంగా అండర్ రెనువేషన్‌లో పెద్ద గాతులు తీయగా మరి కళ్యాణ కార్యక్రమం ఎక్కడ నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. రెండు రోజుల్లో ఆలయ అధికారులు, చైర్మన్‌తో కలిసి సమీక్ష నిర్వహించుకుని ఏర్పాట్లపై ముందుకు వెళతామని అధికారులు తెలిపారు. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావులు, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు అన్ని సౌకర్యాలు కల్పించాలని, గత బ్రహ్మోత్సవాలలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ఏర్పాట్లపై ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గత రెండు రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరుకాలేకపోయినందున ఈ సంవత్సరం లక్షలాదిగా తరలి వచ్చే అవకాశముందున్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అతి ముఖ్యమైన కళ్యాణ ఘట్టం రోజు అధికారులు అందుబాటులో ఉండి గత పొరపాట్లు దొర్లకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు, ఎక్కడా కూడా ఏర్పాట్లలో లోటుపాట్లు ఉంటే చర్యలు తప్పవని అన్నారు. అంటువ్యాధులు ప్రబల కుండా ఆరోగ్య శాఖ, శాంతి భద్రతలను పోలీసు శాఖ, సానిటేషన్, పార్కింగ్ వ్యవస్థ తదితర అన్ని ఏర్పాట్లు సంబంధిత అధికారులు దగ్గరుండి చూసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే అన్ని మార్గాలలో రోడ్లు మరమ్మత్తులు చేయించాలని, ఎక్కడా కూడా ప్లాస్టిక్ వాడకం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. దేవాలయ చుట్టు ప్రక్కల గ్రామాలలో ఎక్కడా కూడా వారం రోజుల పాటు, బెల్టు షాపులు, మద్యం విక్రయం, వినియోగం జరగకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరంలో జరిగినట్టుగా లోపాలు తలెత్తితే అధికారులపై చర్యలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, జడ్పీ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ ముజుబుద్దీన్, డిపిఆర్‌ఓ శ్రీనివాస్ రావు, ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, మండల ఇంచార్జ్ తహశీల్దార్ మురళి కృష్ణ, ఎంపిడిఓ యాదయ్య, ఎంపిఓ సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు మండల ఎంపిపి నూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణ, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, కమ్మంపాటి వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కంటి వెలుగు శిబిరాలు నిర్వహించాలి

## రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**



జిల్లాలలో 2వ విడత కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం మంత్రి హరీష్‌రావు వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతలతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ జిల్లాలో 53 బృందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందని, ట్యాబులను స్టాఫ్ వేర్‌తో సిద్ధం చేసామని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాక్స్ బోర్డు భూములను పరిరక్షించాలి

**ఆలేరుటౌన్, జనవరి 12, (ప్రభాతవార్త):** ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలోని సర్వేనంబర్ 1646/47లోని వాక్స్ బోర్డు భూములను పరిరక్షించాలని ముస్లిం అవజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఎగ్బల్ అఖిలపక్ష కో కన్వీనర్ ఎండీ సలీంలు అన్నారు. గురువారం కొలనుపాక గ్రామ ముస్లింలు ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టేంట్ కిస్టు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలనుపాకలోని సర్వే నెంబర్ 1646, 1647 లోని 14 ఎకరాల భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ



భూమి విషయంలో హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివలన కోట్లాది రూపాయల విలువగల వక్ భూమి అన్యాక్రాంతమవుతుందని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ మజర్ అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అఖిలపక్ష కోకన్వీనర్ ఎండీ సలీం, మంగా నర్సింహులు, జూకంటి పోలు గ్రామ ముస్లింలు మహ్మద్, ఇబ్రహీం, అబ్దుల్, నయూమ్, మహ్మద్, ఉస్మాన్, సయ్యద్, అక్బర్, మహ్మద్, రసూల్, మహ్మద్, హబీబ్, మహ్మద్, సమీర్‌గోస్, పాషా, ఎండీ అజ్మత్, ఎండి బద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మోతె, జనవరి 12, (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని రావిపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి మాట్లాడుతూ 7 సంవత్సరాలుగా ప్రమోషన్ లేక అపాయింట్మెంట్ అయినా క్యాడర్‌లోనే పదవి విరమణ అవుతున్నారని, నాలుగు సంవత్సరాలుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను ప్రకటించాలని, జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పాఠశాలలో పారిశుద్ధ కార్మికులు నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి. రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అనంతుల వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతీలాల్, ఉపాధ్యాయులు రమేష్, ఝాన్సీ, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ఆలేరుటౌన్, జనవరి 12, (ప్రభాతవార్త):** ఆలేరు పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు పురస్కరించుకొని, గురువారం న బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే గేట్ ఆవరణలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో జెడ్‌పీహెచ్ఎస్ హై స్కూల్ బాలికల పాఠశాలలో ఉచిత స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, కౌన్సిలర్ సంగు భూపతి, ఉపాధ్యక్షులు పడగాల శ్రీనివాస్, కల్లెం రాజు, కార్యదర్శులు, అయిలి సందీప్, కుడికాల మురళి, జిల్లా నాయకులు తోట మల్లయ్య, సముద్రాల కల్పన ఎస్సీ మోర్చా అధ్యక్షులు వస్తం ఆంజనేయులు సీనియర్ నాయకులు పత్తి రాములు, తోట వెంకటయ్య, కటకం నందనం, బందెల సుభాష్, మంత్రి భాస్కర్, పూల హనుమంత్,



బీజేవైఎం నాయకులు పేరపు ఆనంద్, పాశికంటి సంపత్, కంతుల శంకర్, కటకం వెంకటేష్, ప్రదీప్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

**సూర్యాపేట, జనవరి 12, (ప్రభాతవార్త):**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయని, సీఎం కేసీఆర్ మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పల లలితాదేవి ఆనంద్ అన్నారు. పట్టణంలో సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, వంటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య కమంలో వాసవి క్లబ్ గవర్నర్ వి.వి. గురుమూర్తి, ఐపీసీలు సింగిరి కొండ రవీందర్, గుండా శ్రీదర్, బండారు సత్యనారాయణ, తోట శ్యాం ప్రసాద్, గుండా శ్రీదేవి, బిక్కుమల్ల కృష్ణ, పివి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నూతనకల్, జనవరి 12, (ప్రభాతవార్త):**




మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ముగ్గులను అందముగా వేయడంతో పాటు నృత్యరూప కల్పనలను అత్యద్భుతంగా ప్రదర్శించి చూపరులను




ఆకట్టుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండేలా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్, సందీప్, సాయిరాం, రమేష్, వెంకటేశ్వర్లు, వీరన్న, రాజేశ్వరి, శ్రీలత, ప్రియాంక, మాదవి, యస్.రాజేశ్వరి, మౌనిక, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు

**మోతె, జనవరి 12, (ప్రభాతవార్త):**



ముగ్గుల పోటీలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జి. నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ఆకర్షణ ముగ్గులు వేసి అలంకరించారు. ఆయా ముగ్గులతో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ ఉపాధ్యాయులు కె. వీరయ్య, ఎం. నాగరాజు, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**నూతనకల్, జనవరి 12, (ప్రభాతవార్త):**



స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి అని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు బజార్ చికెన్ సెంటర్ యాజమాని గొడిశాల లింగరాజు రేణుక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేకు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కన్నాల దామోదర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి

**తుంగతుర్తి, జనవరి 12, (ప్రభాతవార్త):** స్వామి వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తి అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లయ్య గణేష్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగయ్య, ప్రమీల, భగత్ సింగ్, మధుకర్, నాగేశ్వర్‌రావు, రాంబాబు,



ప్రదీప్, శోభారాని, సంతోష్, దయాకర్, వసంత, సోనీ, రాజు, అధ్యాపకేతర, సిబ్బంది చంద్ర కాంత్, చంద్ర శేఖర్, భూమన్న, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

*బీబీనగర్, జనవరి 12 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో రసాయన పరిశ్రమలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఆ గ్రామస్తులు విన్నవించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రసాయన పరిశ్రమల మూలంగా ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, నాయకులు కడెం



రాజేష్‌బాబు, చింతల సుదర్శన్‌రెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, కడెం చంద్రశేఖర్, భువనగిరి స్వామి, వాకిటి సత్యనారాయణరెడ్డి, దేశం శ్రీకాంత్, ఉటికొండ రాజు, చెరకు భాస్కర్, గాండ్ల బాలరాజు, పంజాల శ్రీనివాస్, గాండ్ల రవి, శ్రీరామ్, జహాంగీర్, వెంకటేశం, కృష్ణ తదితరులన్నారు.

**రిలే దీక్షలకు వికలాంగుల ఐక్య వేధిక మద్దతు :**

కొండమడుగు గ్రామంలో పరిసాయన పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గ్రామ కాలుస్య నిర్మూలన సమితి ఆద్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం 70వ రోజుకు చేరాయి. దీక్షలకు మద్దతుగా వికలాంగుల ఐక్య వేదిక నాయకుల దీక్షల్లో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రామిడి భగవంతరెడ్డి, కనకబోయిన నాగరాజు, కొండోజు శ్రీకాంత్‌చారి, మచ్చ రాంప్రసాద్, కడెం బాలరాజు, సత్తిబాబు తదితరులున్నారు.

# ఉపాధి హామీ పథకంపై సమీక్ష

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 12 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల నిర్వాహణపై గురువారం డిఆర్‌డిఎ అడిషనల్ పిడి నాగిరెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సోషల్ ఆడిట్ కొరకు రికార్డులు సిద్దం చేయాలని ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నర్స రీల్లో విత్తనాలు పెట్టడం పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రాములు, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఓ ప్రశాంతి, ఈసి లహరి, టిఎలు, ఎఫ్ఎలు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# ఘనంగా యువజన దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త*



స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ శేఖర్, అస్మాల్ ఖాన్, బండి వెంకన్న, గట్టు రామ చంద్రం, పోలోజు సద్గుణచారి, కొయ్యడ లింగస్వామి, కేతరాజు శేఖర్, వెంకటేశం, అంజయ్య తదితరులున్నారు. అదే విధంగా కొయ్యలగూడెంలోని పద్మజ్యోతి యువజన సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవ వేడుకల్లో వివేకానందుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల సందర్బంగా నిర్వహించిన క్రీడోత్సవాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో జెల్లా పాండు, ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ, గడ్డం నర్సింహా, గడ్డం జయశంకర్, సత్యనారాయణ, యాదగిరి, మాచర్ల కృష్ణ, పొట్టబత్తిని బాలరత్నం, గుర్రం రమాశంకర్, కొలను మధుసూదన్, రచ్చ ఉపేందర్, కైరంకొండ అమర్‌నాథ్ తదితరులున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా ఇరుముడి వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి బృదం గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టుకుని శభరిమళ యాత్రకు బయలుదేరారు. ఆలయంలోని అయ్యప్ప భక్తులకు చెర్కు జంగయ్యగౌడ్-పావని దంపతులు, యాట మురళి రాఘవేంద్ర, నరేష్, వెంకటేశంలు అన్నదానం చేశారు. గుండెబోయిన శ్రీశైలం అయ్యప్ప భక్తులకు ఇరుముడి బెడ్‌షీట్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డా॥సుమన్ కల్యాణ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్, అంతటి రాము, చింతల సాయిలు, మచ్చ ఆంజనేయులు, సుక్క సుదర్శన్, బొంగు జంగయ్యగౌడ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, జిట్ట కృష్ణ, చెవ్వగోని వెంకటేశం, పెద్దగోని రమేష్, తాడూరి పరమేష్, బోరెం వెంకటేశం, డా॥దేప అనిల్, సామ్రాట్, కొలను స్వామిదాసు తదితరులున్నారు.

# జనసేన పార్టీని బలోపేతం చేయాలి

## -నియోజకవర్గ కార్యనిర్వాహకులు నాగేశ్వరరావు

*నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త*



జనసేన పార్టీని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి బలోపేతం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ కార్య నిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వర రావు అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలో జనసైనికుల ఆత్మీయ సమావేశం, వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస పోటీల సందర్భంగా మాట్లాడుతూ జనసేనపార్టీని ఇంటింటికి తీసు కెళ్లాలన్నారు. ఉపన్యాస పోటీలలో విజేతలకు బహుమతులందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు మచ్చ పవన్, కళ్యాణ్, సందీప్, వెంకటేష్, కుమార్‌రాజు, శ్రీను, సాయిచరణ్, మ ధు, పవన్‌గౌడ్, నాగచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్ళచెరువు జనవరి 12 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సామూహిక సహస్రనామార్చనలు, పంచామృతాభి షేకములు, అష్టోత్తర శతనామార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, తరుణాచార్యులు, కృష్ణ మోహనాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## - ఎస్ఐ నవీన్‌కుమార్

*నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త*

స్వామి వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం నేరేడు చర్లలోని ప్రధాన కూడలివద్ద స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ బలమే జీవనం, బలహీనతే మరణం అనే వివేకానంద సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత లక్ష్యాన్ని సాధించుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. 1893 సెప్టెంబర్ 11న చికాగోలో



జరిగిన సర్వమత మహాసభలో వివేకానందుడు చేసిన ప్రసంగం ప్రపంచ దేశాలను ఆకర్షించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి క్రాంతికుమార్, సరికొప్పుల నాగేశ్వర రావు, పాల్వాయి రమేష్, జింకల భాస్కర్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, పార్దనబోయిన విజయ్‌కుమార్, కొణతం లచ్చిరెడ్డి, యామిని వీరయ్య, రాపోలు నవీన్, తాళ్లూరి రమేష్, గజ్జల కోటేశ్వరరావు, జంపాల వెంకన్న, తాటి కొండ శ్రీనివాసరెడ్డి, రాచ కొండ శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, కర్రి సతీష్‌రెడ్డి, ఉరిమళ్ల రామూర్తి, తక్కెళ్ల నాగార్జున, షేక్ ఇంతియాజ్, టి.శ్రీకాంత్, పురుషోత్తంరెడ్డి, యారవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

*మేళ్ళచెరువు జనవరి 12 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం గిరిజన ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాణోతు జగ్గునాయక్, రమేష్‌నాయక్, బాలాజీనాయక్, మధు, హనుమంతరావు, సహానాబేగం, రమాదేవి, సాయిబాబా, సత్యనారాయణ, మస్తాన్, వేణుమాధవ్, ఉస్మాన్ తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలకేంద్రంలో డిటిఎఫ్ ఇంగ్లీష్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. డీటిఎఫ్ సంఘం వృత్తి, నిబద్దత, సామాజిక బాధ్యతకు కట్టుబడిఉంటుందని, విద్యారంగ సమస్యలతోపాటు అసమానతలను ప్రశ్నించడంలో ముందుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన నినాదమైన నిధులు, నీళ్లు, నియామకాలు అనే అంశాలకు ప్రభుత్వాలు ప్రశ్నించే ప్రతిసారి ముందుంటుందని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనందభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలఅధ్యక్షుడు గుడిపాటి నరేష్, జి.వెంకటేశ్వర్లు, హమాలీ సంఘం అధ్యక్షుడు ఏనుగు రామచంద్రు, ఇతర హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ





*వలిగొండ, ప్రభాతవార్త ::*

ఇటీవల కాలంలో మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన ఆడపడుచులకు పెండ్లిళ్ళకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీపీ నూతి రమేష్‌రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు. తన వంతు కానుకగా (చీర, సారె) కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని, అందుకు అందరం ఋణపడి ఉండాలని అన్నారు. మండల రైతులకు సాగునీరు అందించే భీమలింగ కాల్వలో గుర్రపుడెక్క ఆకు కూరుకుపోయి నీరు ప్రవహించక ముందున్న పొలాలు నీట మునగడం, చివరి పొలాలకు నీరు అందడం లేదనడంతో స్వతహాగా ఇటాచ్చీలను పంపించి పనులను ప్రారంభిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మనంతరెడ్డి, వైస్‌ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ్మా, స్థానిక సర్పంచ్ చోళ్ళ లలిత శ్రీనివాస్, మచ్చ గిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోద కుమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, తహసిల్దార్ గణేష్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఆశయాలను నెరవేర్చాలి

*కోదాడ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త*



స్వామి వివేకానంద ఆశయాలను నెరవేర్చే దిశగా యువత కృషి చేయాలని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నూనె సులోచన పేర్కొన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఏపూరి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆమె నాయకులు కనగాల నారాయణ, కనగాల వెంకట్రామయ్యలతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత వివేకానం ఆశయాలను నెరవేర్చే విధంగా వారి భోదనలు పూర్తిగా జీవితంలో అన్వయించుకోవాలన్నారు. ప్రధాని మోదీ యువతను స్వయం సమృద్ధి పొందాలని దానికి కావాల్సి న మౌళిక వసతులు కల్పించారన్నారు. దేశాన్ని స్వయం సమర్ధం చేయడానికి యువత పాత్ర చాలా ముఖ్యమన్నారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వంగాల పిచ్చయ్య, చిలుకూరు శ్రీనివాస్, మునగాల శ్రీనివాస్, గంట మహేశ్వరి, నాయకులు సతీష్, ఉడతా విశ్వనాథ్, కొదుమూరి ఈశ్వర్‌రావు, శనగల రామయ్య, రామకోటి, సయ్యద్ మతీన్, నాగేంద్రచారి, బ్రాహ్మణపల్లి పవన్‌కుమార్, సతీష్, శివ, దేవనూరి లక్ష్మి, చిట్టిబాబు, గాదరి పుల్లారావు, అంబటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు దాతల చేయూత



*మునగాల, జనవరి 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎండి యాకూబ్‌అలీ సౌజన్యంతో దాతలు కోదాటి సీతారామచందర్‌రావు, గజ్జి నర్సింహరావు, ముత్తినేని శ్రీకాంత్‌లు వారి పెద్దల జ్ఞాపకార్థం రూ. 15 వేలు విలువ చేసే హ్యాండ్ మైక్, స్పోర్ట్స్ మెటీరియల్, సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, గ్రామ సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మలు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ బ్రహ్మం, కార్యదర్శి కృష్ణ, ఎస్‌ఎంసి చైర్మన్ ఆర్. వెంకన్న, గ్రామ పెద్దలు ఎం. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు దిద్దులు బహుకరణ

*నడిగూడెం, జనవరి 12 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో కొలువైయున్న సాయిబాబాకు విశ్రాంత ఉద్యోగి సాయి ట్రస్టు మాజీ కార్యదర్శి లావూరి బాలాజినాయక్ సునీల దంపతులు గురువారం రూ. 16 వేలు విలువ చేసే రెండు బంగారపు చెవి దిద్దులను బహుకరించారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మకు అందజేశారు. ఈ సందర ్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్ష, కార ్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌లో ద్వితీయ బహుమతి



*మునగాల, జనవరి 12 ప్రభాతవార్త*

రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్‌కె జాఫర్ ఎస్‌జిటి టిఎల్‌ఎంతో దక్షిణ భారతదేశ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భరంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా మెమొంటోను స్వీకరించిన సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ నెల 27 నుండి 31 వరకు కేరళలో జరగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ నందు ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తేవాలని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## రూ. 5 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, జనవరి 12 ప్రభాతవార్త*



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన డి. తిరపయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కాగిత రామచంద్రాపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భార్య సునీతకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మైసయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



*వలిగొండ, ప్రభాతవార్త :*

స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని లోతుకుంట గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి బిజేపీ, బిజేవైఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలను ఘనంఆ నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ .. యువత వివేకానందుని అడుగు జాడల్లో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, రాచకొండ క్రిష్ణ, వలిగొండ ఉపసర్పంచ్ మైసొళ్ళ, ముచ్చగిరి, ఎల్లంకి సతీష్. నవీన్, నరేష్, రంజిత్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ నూతన భవనం ప్రారంభం



*వలిగొండ, ప్రభాతవార్త :*

లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల చంద్రమైళి ఎమ్మెల్యే పైళ్లను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పలుసం రమేష్, టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వమ్మె లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు ఆయిట్‌ఫాముల రవీంద్ర, మామిండ్ల రత్నయ్య, లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఉరిమే ఉత్సాహం... అదిరే సంక్రాంతి



*చిట్యాల రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగ రంగుల రంగవల్లులు వేశారు. చిన్నారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ బొడిగే విజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగే రాణి, రుద్రారపు లావణ్య, రెడ్డిమళ్ల ప్రశాంతి, రొండి మాధవి, మునుకుంట్ల వేణు, మర్రి రామలింగం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి నల్లబల్ల అందజేసిన హరికృష్ణ

*చిట్యాల రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి గురువారం నల్లబల్లను బహుకరించారు. యువకులు సమిష్టిగా ఉంటూ ప్రతి గ్రామంలో యువజన సంఘాలుగా ఏర్పాటు చేసుకుని వారికి తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బూరుగు అరుణ, ఆయా లలిత, యువకులు నూనె వెంకన్న, పాలాల ప్రమోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ ట్రైనర్ సైదాను సన్మానించిన పట్టణ సీఐ



*కోదాడ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త*

పట్టణంలోని సెలబ్రిటీ జిమ్‌లో జిమ్ ట్రైనర్‌గా ఉన్న షేక్ సైదా జాతీయ స్థాయిలో నిర్వహించిన బాడీ బాల్డింగ్‌లో ఐదవ స్థానం సాధించి పతకం సాధించినందుకు గాను గురువారం పట్టణ సీఐ శివశంకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా సీఐ మాట్లాడుతూ సైదానాను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సన ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా యువజన దినోత్సవం

*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

స్థానిక సన ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్బంగా జాతీయ యువజన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాంకేతిక సలహాదారుడు మేకల రామారావు యువతనుద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానం భోదనలు గురించి మాట్లాడుతూ ఏ పరిస్థితుల్లో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగాల్సి న పనులు అవే జరుగుతాయన్నారు. నిజాయితీగా పనిచేసుకుంటూ పోతే ప్రపంచమంతా ఏకమై నీకు సహకరిస్తుందని భోదించారు. అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి ఇవే మీ విజయసాధనకు మార్గాలని సూచించారు. ఎండి నజీరుద్దీన్ మాట్లాడుతూ వివేకానంద చెప్పినట్లుగా ఎవరిపైనో భారం వేయకుండా మన శక్తియుక్తు లను నమ్ముకోవడమే విజయతీరానికి మార్గం అన్నారు. యువత, విద్యార్థు లు, క్రీడాకారులు, సైనికులు, ఉద్యోగులు అందిరికీ వర్తించే సూత్రమిదేనని సందేశించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాలార్జంగ్‌పేట ఈద్గాలో మౌళిక సదుపాయాలకు కృషి చేస్తా



*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

సాలార్జంగ్‌పేట ఈద్గాకు ఎమ్మెల్యే నిధులతో ప్రహారీగోడ నిర్మాణానకిఇ రూ. 20 లక్షలు మంజూరు చేయించినందుకు గాను ముస్లిం మత పెద్దలు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎండి అల్తాఫ్ హుస్సే న్ అధ్యక్షతన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ సాలార్జంగ్‌పేట ఈద్గాలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమానమైన గౌరవం ఇస్తుందన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సమయంలో కురా ్బనీకి ఏ జంతువులు కోయాలో ముందుగానే ముస్లిం మత పెద్దలను ఆహ్వానించి శాంతి సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే ్య మాట ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు మౌలానా అబ్దుల్ ఖదీర్, పెద్ద మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ మహ్మద్, కౌన్సి లర్లు షేక్ షఫీ, మదార్, ఖాజా, టిఆర్ఎస్ నాయకులు భాషుమియా, రఫీ, ఎండి మజహర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పీ

*నాగార్జునసాగర్, జనవరి 12 ప్రభాతవార్త:*

స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్స వం పురస్కరించుకుని నాగార్జునసాగర్ విజయపురి పోలీసులు ప్రభుత్వ కమలా నెహ్రూ ఆసుపత్రిలో గురువారం మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డిఎస్ీ ్ప వెంకటేశ్వరావు పాల్గొని కార్యక్రమాని ్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది నందికొండ ముని ్స పల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, మున్సి పాలిటీ పురపాలక సిబ్బంది తదితర ఔత్సా హికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తొగర్రాయిలో వివేకానంద జయంతి వేడుకలు



*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో గురువారం స్వామి వివేకానంద 160వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దేవాలయం సెంటర్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి యువత వివేకానంద ఆశయాలను నెరవేర్చే విధంగా వారి భోదనలు పూర్తిగా జీవితంలో అన్వయించుకోవాలన్నారు. దేశాన్ని స్వయం సమృద్ధి చేసుకోవడానికి యువత పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనస్సు ఉన్న యువత ఈ దేశానికి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, నందుల లక్ష్మీనర్సి ంహశాస్త్రి, లిక్కి అంజయ్య, సుధాకర్, పోతురాజు గోపికృష్ణ, తుమ్మల లక్ష్మణ్, ఖాసింబాబా, వెంకన్న, కొండలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ వెటరన్స్ జిల్లా కార్యాలయం ప్రారంభం

*కోదాడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*



స్థానిక ఆబ్కారీ పోలీస్ స్టేషన్ వెనుక మాజీ సైనిక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐవివో జిల్లా కా ర్యా ల య ాన్ని గురువారం మాజీ సైనిక అధికారి ఉజ్జిని రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ సైనిక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నడపబడుతున్న ఈ ఆర్గనైజేషన్ ద్వారా రిటైర్డ్ సైనికుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా యువత రక్షణ శాఖ, ఆర్మీలో చేర్పించేందుకు కావాల్సి న సమాచారం అందించేందుకు వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ఈ ఆర్గనైజేషన్ తోడ్పడుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు గుండా మధు మాట్లాడుతూ దేశ సేవలో భాగంగానే తాము ఈ సంస్థను స్థాపించామని ఆర్మీ, డిఫెన్స్‌లో చేరేందుకు సిద్దంగా ఉన్న యువకులకు అన్ని రకాల శిక్షణలు కూడా ఇస్తామని, ఆసక్తి ఉన్న వారు 78938 13768 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైఖేల్ రాబర్ట్, బ్లెండినా రాబర్ట్ మహిళా వింగ్ ప్రెసిడెంట్ స్టేట్ కోఆరి ్డనేటర్ ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎండిఎ సమీర్, ఉపాధ్యక్షుడు రామారావు, కీతా రామకృష్ణ, ఉపేందర్‌రావు, వెంకన్న, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్‌కు ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*రామన్నపేట, జనవరి12 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్శిలవతుడంటంతో రోజురోజుకు బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిపోతుందని స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని బుడిగ జంగాల కలనీ నుండి సుమారు 50కుటుంబాలకు చెందిన వారు గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, రాష్ట్రఅభివృద్దీ కోసం పార్టీలకతీతంగా ప్రజలంతా కలిసిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ అద్యక్షులు పోతరాజు సాయికుమార్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, సర్పంచులు గుత్తా నర్సి రెడ్డి, ఉప్పు ప్రకాష్, అప్పం లక్ష్మీనర్సు, ఎం.పి.టీ.సిలు దోమల సతీష్, గొరిగె నర్సి ంహ, ఎం.డి ఆమేర్, పున్న జగన్మోహన్, నీల దయాకర్, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, కాటేపల్లి యాదయ్య, పున్న వెంకటేశం, కూనూరు ముత్తయ్య, పొడిచేటి కిషన్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

*నడిగూడెం, ప్రభాతవార్త*



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. అ ంతే కాకుండా చిన్నారుల హరిదాసు, గోపికల వేషధారణను విద్యార్థులంతా తిలకించారు. పిల్లలకు భోగి పండ్లు పోసే కార్యక్రమం చేపట్టారు. భోగి మంటలు వేశారు. విద్యార్థుల్లో సంక్రాంతి సంప్రదాయాలపై, పండుగలపై అవగాహన కల్పించేందుకు కార్య క్రమాలు దోహదపడతాయన్నారు. ప్రిన్సి పాల్ సులోచన, కరస్పాండెంట్ మహేష్, ఉపాధ్యాయులు పాల్గొనా ్నరు. సిరిపురం ఉన్నత పాఠశాలలో కూడా ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుడు యలమరి ్త శౌరి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రావు, సుజాత, ఉమావతి తదితరులు పాల్గన్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం



*నడిగూడెం, జనవరి 12 ప్రభాతవార్త*

సరే ంద్రియానాం నయనం ప్రధానమని అంధత్వానికి గురైన వారికి పైసా ఖర్చు లేకుండా నివారణ మార్గాలను, నాణ్యతతో కూడిన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకే 100 రోజులు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య నిపుణులతో కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మందులు, కంటి అద్దాలు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, డాక్టర్ అనిత, భవాని, కళావతి, విజయ్‌కుమార్, శైలజ, మహేష్, మంజుల, రాధ, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



*నడిగూడెం, జనవరి 12 ప్రభాతవార్త*

రామాపురం గ్రామంలో మురుగు కాలువల నిరా ్మణ పనులను గురువారం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ఎంపిపి నిధులు రూ. 10 లక్షలు మంజూరు కావడంతో ఈ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థను పటిష్టపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతు న్నామన్నారు. మురుగు కాలువ నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగనున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయమ్మ, ఆంజనేయులు, ఆదిలక్ష్మి, శివశంకర్, సైదులు, చినకోటిరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు

*అనంతగిరి, జనవరి 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని త్రిపుర వరంఉన్నత పాఠశాలలో గురువా రం విద్యార్థులకు సంక్రాంతి పర్వదినం సందర్బంగా ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. విదా ్యర్థులు సంక్రాంతి పండగ సంస్కృతి సాంప్రదా యాలను ప్రతిబింబించే విధంగా ముగ్గులను వేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు, ఎంఎస్ఆర్ మూర్తి, పొనుగోటి కోటయ్య, నిరంజన్‌రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, ఆర్. వెంకటేశ్వర్లు, వాసంశెట్టి నాగేశ్వరరావు, పీఈటీ సునీత, గురవయ్య, అవరమ్మ పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

*నాంపల్లి, జనవరి 12 ప్రభాతవార్త*

నేటి యువతరం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువకుల్లాగా దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని బిజెవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ పేర్కొన్నారు. గురువారం స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి శ్రీహరితో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత వివేకానం ఆశయాలను నెరవేర్చే విధంగా వారి భోదనలు పూర్తిగా జీవితంలో అన్వయించుకోవాలన్నారు. ప్రధాని మోదీ



యువతను స్వయం సమృద్ధి పొందాలని దానికి కావాల్సిన మౌళిక వసతులు కల్పించారన్నారు. దేశాన్ని స్వయం సమర్థం చేయడానికి యువత పాత్ర చాలా ముఖ్యమన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనస్సు ఉన్న యువత ఈ దేశానికి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్‌గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సింగారం గిరి, నాయకులు జెర్రిపోతుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శివ, శంకర్, శివ, శ్రీకాంత్‌గౌడ్, కోటేష్ యాదవ్, నాంపల్లి శివ, కోట మల్లేష్, సుధనబోయిన లింగసా ్వమి, శ్రీధర్‌రెడ్డి, ముదిగొండ సైదులు, నాంపల్లి శంకర్, రాజు, ప్రవీణ్, సాయి, విక్రమ్, పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు. అదే విధంగా స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు, వెంకన్న, శ్రీనివాస్, రజనీకాంత్, శిరీష, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

*కనగల్, జనవరి 12 ప్రభాతవార్త*

స్వామి వివేకానంద 160వ జయంతిని గురువారం మండల కేంద్రంలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల, కడారి వంశీ, సింగం కిరణ్, సింగం రవి, పద్మ శిల్ప, పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

*శాలిగౌరారం, జనవరి 12 ప్రభాతవార్త*

మండలంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పిఎసిఎస్ చైర్మన్లు, బిఆర్ఎస్ నాయకులు హాజరు కావాలని కోరారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




*శాలిగౌరారం, జనవరి 12 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి గంటా లక్ష్మమ్మ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మండల వైద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్వీ, జడ్పీటీసి ఎర్ర రణీల, స్థానిక సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల చిన్నచూపు చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం



*మర్రిగూడ, జనవరి 12 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూపిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర అమలు చేయాలని, పత్తికి క్వింటాలుకు రూ. 15 వేలు మద్దతు ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు రుణమాఫీ ఒకేసారి చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, వికలాంగులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు తక్షణమే పెన్షన్‌లు మంజూరు చేయాలన్నారు. భూమి లేని పేదలకు మూడెకరాల భూమి ఇవ్వాలని, దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కొట్టం యాదయ్యమైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, చెల్లం ముత్యాలు, గిరి, వెంకటయ్య, హనుమంతు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

*మర్రిగూడ, జనవరి 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొండూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. ఆరు నెలలు నిండిన శిశువులకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలని, ఆరు నెలల వరకు మాత్రం ఖచ్చితంగా తల్లిపాలు మాత్రమే పట్టించాలని అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేం ద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కానర్యక్రమంలో సూపర్‌వైజర్ యశోద, సర్పంచ్ నర్సమ్మ, ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఎఎన్ఎం అరుణ, అంగన్‌వాడీ టీచర్ శోభ, ఆశా వర్కర్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా పాశం సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



*మర్రిగూడ, జనవరి 12 ప్రభాతవార్త*

పిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో గురువారం జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్వామి వివేకానంద జయంతి సందర ్భంగా రక్తదాన శిబిరం నిర్వహించి గ్రామభారతి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామశాఖ నాయకులు, యువసేన నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



*నిడమనూరు, జనవరి 12 ప్రభాతవార్త*

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండలంలోని స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, ఉపోద్ఘాతం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక మోడల్ స్కూల్‌కు చెందిన శ్రావణి, మహాత్మ జ్యోతిరావ్‌పూలే స్కూల్‌కు చెందిన తనీష్ రాథోడ్‌లకు గురువారం హాలియా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

*నిడమనూరు, జనవరి 12 ప్రభాతవార్త*



ఆదర్శ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు భోగి మంటలు వేసి ఆటపాటలతో అలరించారు. గాలిపటాలను ఎగురవేసి సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మునుగోడుకు మహర్దశ తీసుకువస్తా: ఎమ్మెల్యే కూసుకుంట్ల



*మునుగోడు, జనవరి 12 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మునుగోడుకు మహర్ధశ తీసుకువస్తానని ఇందుకు నియోజకవర్గ ప్రజలు, అన్ని రాజకీయ పక్షాలు, స్వచ్ఛంధ సంస్థలు, మేధావులు, యువజన సంఘాల నాయకులు సహకరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోతులారం గ్రామంలో రూ. 68 లక్షలు, చలె ్మడలో రూ. 55 లక్షలు, వెల్మకన్నెలో రూ. 90 లక్షలు, కల్వకుంట్లలో రూ. 50 లక్షలు, కొంపల్లిలో రూ. 55 లక్షలు, చీకటిమామిడిలో రూ. 50 లక్షలు, చొల్లేడు గ్రామంలో రూ. 60 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలుపరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



*మునుగోడు, జనవరి 12 ప్రభాతవార్త*

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యూనియన్ నాయకులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ నాయకులు చెరుకు శివగౌడ్, పందుల రవితేజ, పులకరం శివ, రాపోలు నరేష్, బొజ్జ చందు, నకిరేకంటి అనిల్, దండు వంశీ, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యుజె (హెచ్143) యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 12 ప్రభాతవార్త**
టియుడబ్ల్యుజె(హెచ్143) యూనియన్ హుజూర్ నగర్ నియోజవర్గ కమిటీ, యూనియన్ అనుబంధ నియోజకవర్గఎల క్ట్రానిక్ మీడియా, ప్రెస్‌క్లబ్ కమిటి ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజక వర్గస్థాయి సమావేశంలో యూనియన్ అధ్య క్షులుగా త్రిపురం రమేష్‌రెడ్డి, నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా దుగ్గి ఉషశ్రీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా దొంతగాని రాజారమేష్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయా ్యరు. ఈ ఎన్నిక యూనియన్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు కామళ్ల క్రాంతి, ధూళిపాళ శ్రీనివాస్, త్రిపురం నర్సింహారెడ్డి సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయ కులు మాట్లాడుతూ ఈనెల 22 వరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో యూనియన్ అనుబంధ కమిటీలుపూర్తి చేయాలన్నారు. ఎన్నికైన పాలకవర్గం యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిషా ్కరానికి కృషి చేయాలనా ్నరు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పండ్ల నాగరాజు, బెక్కం శ్రీనివాస్, వటి ్టకూటి మహేష్, కడియాల కిరణ్, షేక్ అజహర్, నాగేశ్వరరావు, శివభిక్షం, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు లింగం మధు, భోజనపల్లి నాగేశ్వం ్రావు, సామల వెంకటరెడ్డి, తండు వెంకన ్న, తండు నరేష్, బత్తిని శోభన్,దొంతగాని రమేష్, పొట్ట లక్ష్మణ్, వల్లపుదాసు నాగరాజు, బత్తిని ఉపేందర్, ఆత్కూరి వెంకటేష్, బైరిబాలు, శివ, రవి, హిందుజ, సైదాతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్రారంబోత్సవం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**
మండలంలోని అమరవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు అల్బానీ తెలంగాణ కమ్యూనిటి (ఏటిసి) న్యూ యార్క్ సెక్రటరీ రాగం సురేష్, కో స్పాన్సర్లు రాగం యాదగిరి, రాగం స్వాతివారిచే బహుకరించబడిన సుమారు రూ.1 లక్ష విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్ట్‌ను జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సైదిరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు మంచి శుద్ధిచేసిన తాగునీరు అందించుటకు, డిజిటల్ ప్రొజెక్టర్ అందించిన రాగం సురేష్‌కు వారి సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి విశేష కృషి చేసిన సోమశేఖర్‌ను పాఠశాల అభు ్యన్నతికి కృషిచేస్తున్న ఉపాధా ్యయ బృందాన్ని అభినందించారు. ప్రతినిధులైన వెంకటనర్సింహారావును, వారి కుటుంబ సభ ్యలను ఘనంగా సన్మాచీనించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిళ్ల శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పి.రమేష్,కాం ఫ్లెక్స్ ప్రధానోపాధా ్యయులు కోటిరెడ్డి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పురుషోత ్తంరావు, బసోమశేఖర్, సైదాబి, వెంకటరమణారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎండిఎం సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరపత్రం ఆవిష్కరణ



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 12 ప్రభాతవార్త**
మండలంలోని అమరారం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు సాంఘికశాస్త్రంకుసంబధించిన ఒక ప్రాజెక్ట్‌ను చెప్పారు. గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణ ఇచే ్చ సంస్థల వివరాలు సేకరించి అందించడానికి ఉద్దేశించిన ప్రాజెక్ట్ లెర్ ్న స్కిల్ గేట్ ఎంప్లాయిమెంట్ ఇందులో భాగంగా ఆయా సంస్థల సమాచారంతో కూడిన కరపత్రాన్ని జడ్పిటిసి సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత విడుదల చే శారు. ఈ సందర్భంగా కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విశ్వసనీయ సమాచారం అందించే కార్యక్రమం ఉద్దేశ్యం ప్రయోజనాత్మకంగా ఉందని దీనికి సహకారం అందించిన పీపుల్ ఫర్ ఇండియా సంస్థను సా ్నసర్‌సమ ర్ హిర్కేవాల్ సంస్థ స్థాపకులు సూరజ్ పబ్బతి వారిని అభినందించారు. ఈ కార్య క్రమంలో ప్రదానోపాధాయు లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రషీద్, శ్రీనివాస్, మంజుల, యాదగిరి, బాలసైదులు, బ్రహ్మచారి,ఉపాధ్యాయ సి ం బ్బంది, పలువురు పెద్దలు పాల్గొనా ్నరు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి జనవరి 12 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వంద లాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరునగరి శ్రీనివాస్‌కు ఉస్మానియా డాక్టరేట్

**ఆలేరుటౌన్, జనవరి 12, ప్రభాతవార్త:**



పట్టణ కేంద్రానికి చెందిన విద్యావేత్త రచయిత తిరునగరి శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ లభించింది. ఉస్మానియా తెలుగు విభాగం నుండి సినారె కవిత్వంలో ప్రయోగాలు ప్రతీకలు అన్న అంశంపై పరిశోదన చేసినందుకు ఆ విశ్వవిద్యాలయం గురువారం డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలు నియంత్రణ విభాగం పత్రికా ప్రకటనను విడుదల చేసింది. విశ్రాంత సీనియర్ ప్రొపెసర్ ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినారె సాహిత్యంపై పరిశోదర చేసి సిద్ధాంత గ్రంథాన్ని రాసి విశ్వవిద్యాలయానికి సమర్పించి డాక్టరేట్‌ను పొందారు. యూజీసీ నిర్వహించిన ఎన్ఈటీ పరీక్షలు కూడా ఆయన అర్హత సాధించారు. ఎంసీజే, ఎంఈడి, బీపీఆర్ వంటి విద్యార్హతలను సాధించి డిగ్రీ, పీజీ తదితర స్థాయిలలో బోధన చేశారు. వివిధ జాతీయ సదస్సులలో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు. తన పరిశోదనకు మార్గదర్శనం అందించిన తెలుగు శాశ దిపతికి ఆచార్యులకు, పర్యవేక్షణ జరిపిన ప్రొపెసర్ ఎన్ఆర్ వెంకటేశంకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినారె సాహిత్యంపై పరిశోధనను చేపట్టి విజయవంతంగా పూర్తిచేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను పొందిన శ్రీనివాస్‌కు పలువురు ఆచార్యులు విద్యారంగ ప్రముఖులు పరిశోదకులు, స్థానికులు, స్థానిక ప్రముఖులు అభినందించారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన లయన్స్

**నేరేడుచర్లరూరల్ జనవరి 12 ప్రభాతవార్త**
జాతీయ యువజన దినోత్సవం సా ్వమి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగ సందర్భంగా దాసారం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉన్నతపాఠశాలలో చదువుతున్న పేద విదా ్యర్థులకు రూ.20వేల విలువగల సివిల్ దుస్తులను నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్ ్సక్లబ్ అధ ్య క్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా విద్యలో రాణిస్తూ స మాజాభివృద్ధికి విద్యారు ్థలు తోడ్పడాలన్నారు. ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్రి సూర్యనారాయణరెడి ్డ, రామకృష్ణ, కట్ట శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, పాఠశాలప్రధానోపాద్యాయులు నాయిని సుధాకర్, ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్యయాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీజీఫ్ స్కూల్ నుండి తప్పిపోయిన బాలుడు

**ఆత్మకూర్‌ఎస్, జనవరి 12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నెమ్మికల్లు పిజిఎఫ్ పాఠశాల నుండి బాలుడు తప్పిపోయిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం రవికుంట తండాకు చెందిన భూక్యాలచ్చు కుమారుడు భూక్యా నితిన్ 14 నెమ్మికల్ పిజిఎఫ్ పాఠశాలలో ఈయాడాది ఎనిమిదో తరగతిలో చేరాడు. ఈ నెల 8న పాఠశాల నుండి ఎవరికి తెలియకుండా తప్పిపోయాడని తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపల్ సమాచారం ఇచ్చారు. తండ్రి లచ్చు బంధువుల ఇళ్లకు వెళ్లి వెతికినప్పటికి దొరకపోవడంతో గురువారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధ మహిళ హత్య కేసులో నిందితుల అరెస్ట్

**సూర్యాపేట, జనవరి 12, ప్రభాతవార్త:**
గురువారం మోదిన్‌పురం గ్రామ శివారులో గ్రామానికి చెందిన కక్కిరేణి వెంకటమ్మ భర్త లేట్ బిక్షమయ్య వయసు 70 సంలు కులము వైశ్యను ఇరువురి మధ్య ఉన్న భూమి వివాదములో గ్రామానికి చెందిన కాకి అంజిరెడ్డి, కాకి వెంకటమ్మ, కాకి కవిత, ధరావత్ సతీస్, ధరావత్ మధు, ధరావత్ జయమ్మలను గురువారం న శ్రీ బి. సోమ్ నారాయణ్‌సింగ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సూర్యాపేట రూరల్ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం సూర్యాపేట కోర్డు యందు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచి అందరినీ జిల్లా జైలుకు తరలించారు.

## మండల సమావేశంలో సర్పంచ్ వినూత్న నిరసన

**కేతేపల్లి,12జనవరి,ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ప్రజా ప్రతినిధుల నిరసనల మధ్య రసాబాసగా జరిగింది.ఇందులో తమ గ్రామ సమస్యలు పరిష్కరించడంలేదని , అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంఆర్‌వో,ఎంపిడివో పనితీరుపట్ల నిరసన వ్యక్తం చూస్తూ చీకటిగూడెం అధికార సర్పంచ్ కోట వెంకటేశ్వర్‌రావు చొక్కా విప్పి సమావేశంలో బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తంచేశారు.గ్రామంలోని అభివృద్ధి పనులను తక్షణమే పూఇరతన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోఎంపి బడుగుల లింగయ్య యాదవ్ ,ఎంపిపి శేఖర్,పిఏసిఎస్ బొల్లా వెంకట్‌రెడ్డి,ఎంపిడవో రమేష్ దీన్‌దయాల్, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి సర్పంచులు, ఎంపిటిసిలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి

నల్లగొండఅర్బన్,12జనవరి,ప్రభాతవార్త:

పేదలందరూ అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనేది వివేకానందుని భావన అని బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని విటి కాలనీలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్,లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ సంయుక్త ఆధ్వర్యంలో బండారు ప్రసాద్ చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తికంటే పేదలను ఆదుకోవడమే ముఖ్యంఅనేది స్వామి వివేకానంద నినాదమని, ఆయన ఆకాంక్షలమేరకు వ్యాపారులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో తోపుడుబండ్లు పంపిణి చేసినట్లు ,ఈ కార్యక్రమాన్ని స్వామి వివేకానంద జయంతి రోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందనిఅన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పేదల కన్నీళ్లు తుడిచినప్పుడే దేశంలో నిజమైన మార్పు వస్తుందని , వివేకానంద ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు, జగని భీమయ్య, లయన్స్‌క్లబ్‌ఆఫ్ నల్లగొండ అధ్యక్షుడు చిలుకూరి



రామకృష్ణ,కార్యదర్శి అక్కినపల్లి విద్యాసాగర్, కోశాధికారి ఎర్రమాద అశోక్, గోలి మదుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, వెంకన్న, అశోక్‌రెడ్డి, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలి

..... మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి

నల్లగొండఅర్బన్,12జనవరి,ప్రభాతవార్త:

స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. గురువారం గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన వివేకానంద జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైదిరెడ్డి మాట్లాడుతూ వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు నడవాలని అన్నారు. యువత లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ఆలక్ష్యం దిశగా ముందుకు సాగాలనిలన్నారు. యువత చెడు వ్యసనాలలో పడకుండా స్వామి వివేకానంద సూక్తులకు అనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గోగుల శ్రీపివాస్‌యాదవ్, అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్, ఊట్కూరి వెంకట్‌రెడ్డి దొడ్డి రమేష్, దోనాల నాగార్జునరెడ్డి, రేగట్టె లింగస్వామి గౌడ్, మాతంగి అమర్, గంజి రాజేందర్, గణేష్ యూత్



అసోసియేషన్ అధ్యక్షులు సిరిగిరి సురేష్‌రెడ్డి, యాట నిఖిల్‌రెడ్డి, క్రాంతికుమార్, సాయికుమార్, సోలిపురం సురేష్ రెడ్డి, దీప నవీన్‌రెడ్డి, అరవింద్, యాదగిరి, పరమేష్, అసద్, లింగయ్య, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# డివైన్ మెర్సీ పాఠశాల సంక్రాంతి సంబరాలు

పెద్దవూర, జనవరి 12 ప్రభాతవార్త:

పెద్దవూర మండలంలోని తుమ్మచెట్టు ఎక్స్ రోడ్డు వద్ద పాఠశాలలో మకర సంక్రాంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హెర్మాన్స్ రాజు ఆధ్వర్యంలో చిన్న పిల్లల క్రీడా ప్రాంగణం ప్రారంభోత్స వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్‌కు విద్యార్థిని, విద్యార్థులకు పూల వర్షాలతో, కోలాటాలతో, గిరిజన సంప్రదాయాలతో నృత్యం చేస్తూ సాధారణంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలను పరిశీలించి క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివైన్ మెర్సీ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు నూతన సంవత్స ర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలో వివేకానంద జయంతి రోజు డివెన్‌మెర్సీ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ఫాదర్ హెర్మాన్స్ రాజు విద్యార్థిని, విద్యార్థులకు మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయినే కాకుండా నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలకు తీసుకెళ్తానని హామీనివ్వడం చాలా సంతోషకరమన్నారు. అలాగే చట్టుపక్కల ఉన్న గిరిజన తండాల నుంచి వస్తున్నా విద్యార్థిని, విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యనభ్యసిస్తున్న ఫాదర్ హెర్మాన్‌రాజును ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యత సహకరిస్తుందని అన్నారు. తెలంగాణ ఐదవ సీనియర్ నెట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే నోముల భగత్, మండల విద్యాధికారి బాలునాయక్ చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హెర్మాన్‌రాజు ముఖ్యఅతిథిగా ఆహ్వానితులైన ఎమ్మెల్యే నోముల భగత్, విద్యాధికారి బాలు నాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.బషీర్, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు జటావత్ రవినాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ డోమినిక్, మాజీ యూత్ అధ్యక్షులు మెండే సైదులు, సర్పంచ్‌లు బనావత్ శంకర్‌నాయక్, మైనారీ ట సెల్ అధ్యక్షులు హైమద్‌ఆలీ, శ్రీకర్, శివాజీనాయక్, పిఈటి మంగ్యనాయక్, పాఠశాల వైస్ ప్రిని ్స పాల్ మాధురి, నగేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం, ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన గొర్రెంకల జంగయ్య ఆకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం, వాసాలమర్రి గ్రామానికి చెందిన చిన్నూరి పోశయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబానికి 50 కీలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు గురువారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జనమైన నరసింహులు, తోడేటి వెంకటేష్, ఎరుకల శ్రీనివాస్, కొత్తకొండ ఉప్పలయ్య, బెజ్జనమైన రాజు, పోతరాజుబాబు, చేన్నరాజు సురేష్, ఎరుకల బిక్షపతి, దుబ్బాసి రమేష్,



గ్యార నరసింహులు, యాదగిరి, సాయి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'స్వామి వివేకానంద జయంతి

నల్లగొండఅర్బన్,12జనవరి,ప్రభాతవార్త:



స్వామి వివేకానంద 160వ జయంతి కార్యక్రమాన్ని ఎస్‌బిఆర్ గార్డెన్ బోయవాడలో హిందూవాహినివిభాగ్ కన్వీనర్ సంగపాక రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కస్తూరి శ్రీచరణ్ , ఉప్పల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద అత్యంత ఆధ్యాత్మిక నాయకులు, గొప్పవక్త అని అన్నారు. ప్రతి మతంలోనూ, సిద్ధాంతంలోనూ మంచి ఉంటుందని, ఇతర ధర్మాలను నిందించవద్దని అన్నారు. వివేకానంద స్ఫూర్తితోనే కస్తూరి ఫౌండేషన్ స్థాపించినట్లు కస్తూరి శ్రీచరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన రామకృష్ణ, గండికోట రాజు, తరాల నరేష్, దొండ నరేందర్ , తదిరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నల్లగొండ ప్రతినిధి.12జనవరి,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ నిటిపారుదల ఇంజనీర్ సంఘం 2023 క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇవో ఎన్. ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటి సిఈవో జి.కాంతమ్మ, పర్యవేక్షణ ఇంజనీర్ కె.సురేష్, రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి, తెలంగాణ పంచాయితీ రాజ్ మినీస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎస్‌సి ఎస్‌టి, ఆర్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి. యాదయ్య, ఇఇటిజిఓ జిల్లా అధ్యక్షులు ఎండబి ముజీబొద్దిన్, జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాసులు, ఆర్‌అండ్‌బి అసోసియేట్ అధ్యక్షులు సురేందర్, పం.రా. మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, కార్యనిర్వాహకు ఇంజనీర్ వంశికృష్ణ, పంచాయితీరాజ్ తదితర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

చింతపల్లి,12జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మానాయక్ తండా గ్రామ పంచాయితీలో యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వడ్త్యా రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, ఆటలో గెలుపు ఓటమిలు సహజం అని అన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ధృఢత్వం లభిస్తుందని అన్నారు. అనంతరం ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు 30116రూపాయలను ఆర్గనైజేషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటంపేట సర్పంచ్ జతేందర్‌రెడ్డి, రామవత్ బగ్గునాయక్, హనుమాన్ నాయక్, వడ్త్యా జగన్ నాయక్, పొట్ట మురళి, మల్లేపల్లి యూత్ కాంగ్రెస్ ఇస్తావత్ అభిషేక్ నాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## 62వ రోజుకు చేరుకున్న నిత్యాన్నదానం

నకిరేకల్,12జనవరి,ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యస్వామి అన్నదాన కార్యక్రమంలో భాగంగా చెన్నయ్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న జ్యోతిదర్శనానికి వెళుతున్న నకిరేకల్ అయ్యప్ప స్వాములకు నారి రామచంద్రు గురుస్వామి ఆధర్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వాములు గద్దపాటి సురేష్,ఏలె భాను, కారే హరీష్, కుంభం పవన్, శ్రీధర్‌రెడ్డిలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలధారణ స్వాములు శేషరాజుపల్లి వీరస్వామి,చింతలయ్య, కృష్ణస్వామి, టెంటు శ్రీనివాస్‌రెడ్డి, చింతల్ యాదయ్య, తిరుమలస్వామి,భువనగిరి కిరణ్, యశ్వంత్, హేమంత్,శ్రీనివాస్, చెవుగోని రమేష్,లక్ష్మికాంత్,తదితరు స్వాములు పాల్గొన్నారు.

## పగడాల ఫౌండేషన్ ఆర్థిక సహాయం

### ...పాప వైద్యఖర్చుల నిమిత్తం 1,59వేలు అందజేత

చింతపల్లి,12జనవరి,ప్రభాతవార్త:



కుర్మేడు గ్రామానికి చెందిన గోరటి నరేష్, విజయలకు కొద్దిరోజుల క్రితం పుట్టిన పాపకు ఆర్యోగం బాగాలేక తల్లిదండ్రులు పడుతున్న బాధను అర్థం చేసుకునిమానవత్వంతో పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు 1,59వేల రూపాయలను పూర్తి వైద్యఖర్చుల నిమిత్తం ఆసుపత్రిలో చెల్లించారు.పాప తల్లిదండ్రులు పగడాల ముత్తుకు ఈసంర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులకు అన్నప్రాసన

చింతపల్లి,12జనవరి,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం బదనాపురం , చాకలి శేరుపల్లి, కుర్మేడు గ్రామాలలో అంగన్వాడీ సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన , అక్షరాభ్యాసం,హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు హాజరాయ్యారు.అంగన్వాడీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మేడ్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి,మదనాపురం సర్పంచ్ అఖిల యాదవ్, దూరేష వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం




తిప్పర్తి,12జనవరి,ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగకు సొంత ఊళ్లకు వెళుతున్న వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తూ నల్లగొండ ఎస్పీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు తిప్పర్తి ఎస్ఐ మల్లెపాక సత్యనారాయణ,సిబ్బందితో కలిసి వేగనియంత్రణ బోర్డులను నార్కట్‌పల్లి అద్దంకి హైవేపై ఏర్పాటు చేశారు.వేగనియంత్రణ పాటించి ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

## యువత దేశానికి వెన్నెముక

తిప్పర్తి,12జనవరి,ప్రభాతవార్త:



యువత స్వీయ క్రమశిక్షణతో దేశాన్ని పరిరక్షించాలని,ఈదేశానికి వెన్నెములాంటివారని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల తిప్పర్తి ప్రధానోపాద్యాయురాలు చివనేని వెంకటమ్మ అన్నారు.గురువారం నాడు పాఠశాలలో జరిగిన జాతీయ యువజనదినోత్సవంలో ఆమె మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశాయాలను సాధించాలని,యువతమీదే దేశప్రగతి ఆధారపడి ఉందని అన్నారు.స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుర్పించారు.అనంతరం భారీ ర్యాలి నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఏఎస్ఐ మట్టయ్య, ఉపాద్యాయులు శ్రీనివాసులు, సదానందం, దామోదర్‌రెడ్డి, మంజులతారెడ్డిజ్యోతి,పద్మలత, సుబాషిణి,హేమియా, అ ం జ లీ దేవి,జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం

### అందించిన పల్లి రామరాజుయాదవ్



తిప్పర్తి,12జనవరి,ప్రభాతవార్త:

గడ్డికొండారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల వెంకన్న,స్వాతిల కుమారుడు దేవాన్ష్ కిడ్నీ వ్యాధితో బాదపడుతుండగా,వారిది ఇనరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయిండానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న భారాస పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,8వవార్డు కౌన్సిలర్ పల్లి రామరాజు యాదవ్ గురువారం ఆసుపత్రికి వెళ్లి 20వేల రూపాయల చెక్కును అందజేశారు. దేవాన్ష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జాతీయస్థాయి పోటీకి ఎంపిక



పెద్దవూర, జనవరి 12 ప్రభాతవార్త:

పెద్దవూర మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి స్రవంతి అనే విద్యార్థిని అండర్ -17 జాతీయస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణిని అభినందిస్తున్నా పెద్దవూర ఎస్ఐ పచి ్చపాల పరమేష్, స్పోర్ట్స్ షూకు చిరు సత్కారాన్ని బహుకరిస్తున్న బొడ్డు వెంకట్ రజక బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఇట్టి కార ్యక్రమంలో క్రీడాకారుడు నడ్డి శంకర్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు జోగు రమేష్, బొడ్డుపల్లి శ్రీను, సురభి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య పేర్కొన్నారు. గురువారం హాలియా పురపాలక సంఘం సమావేశంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ టీచర్లు, అశా వర్కర్లు, ఎఎన్ఎమ్‌లు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, మెడికల్ అఫీసర్ భోసు, గౌరవ సభ్యులు మేనేజర్, మెప్మా సిబ్బంది , అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరి ప్రసాద్‌రావుకు ఎమ్మెల్సీ ఘన నివాళి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:

మున్సిపాలిటీకి చెందిన చెరుకూరి ప్రసాద్‌రావు ప్రథమ వర్థంతి కార్యక్రమాన్ని గురువారం హాలియాలోని లక్ష్మి నర్సింహాగార్డెన్స్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ప్రసాద్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి, అనుముల మండలాల ఎంపీపీలు అంగోతు భగవాన్‌నాయక్, పేర్ల సుమతిపురుషోత్తం, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు చేకూరి హనుమంతరావు, సూర్యనారాయణ, చెరుకూరి చౌదరి, పేలపూడి బాలకృష్ణ, కుక్కడపు రేమష్, రిక్కల రామకృష్ణారెడ్డి, గుండెబోయిన కిరణ్‌కుమార్‌యాదవ్, మైనార్టీ నాయకులు మక్బూల్, కొట్టాల శ్రీను, డాక్టర్లు శ్రీనివాసరాజు, మాలాద్రి, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:



ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణయూటీఎప్ జిల్లా కార్యదర్శి వడ్త్యా రాజు పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహాసభలలో కేరళ మాజీ వైద్య అరోగ్య శాఖ మంత్రి కేకే శైలజ ప్రారంభోన్యాసం చేస్తారని, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యావేత్తలు, చుక్కా రామయ్య, నాగేశ్వర్, ఎమ్మెల్సీలు నర్సిరెడ్డిలు పాల్గొంటారని పేర్నిగ్నరు. జాతీయ విద్యా విధానం, సీపీఎస్ లకు వ్యతిరేకంగా తీరీగ్మణాలు తీసుకుంటామని, ఉగపధ్యాయుల బదిలీలు, పదోన్నతల గురించి డిమాండ్ తదితర సమస్యల సాధనకు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాచమళ్ల రమావేది, ఎరనాగుల సైదులు, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, సైదమ్మ, జలీల్, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, కన్నెబోయిన వెంకన్న, ప్రశాంత్‌కుమార్, సురేష్, చెన్ను వెంకట్‌రెడ్డి, సునీత, రజియా, షరీఫ్, సహాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చిన్నూరి పోశయ్య అనారోగ్యంతో మరణించడంతో అతని కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీను, గ్రామశాఖ అధ్యక్షుడు దుడక బాబు, పలుగుల రాజు, కొండం వేణు, దేశెట్టి శ్రీరాములు, పలుగుల బిక్షపతి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త

తెలుగువారి ముఖ్యమైన పండుగలలో ఒకటైన సంక్రాంతి సంబరాలు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కూడా అత్యంత ఆనందోత్సాహాలతో నిర్వహించారు. నెల 13 నుండి అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గురువారం ఆయా పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటలు వంటి పోటలను నిర్వహించి బహుమతులను అందజేశారు.మండల కేంద్రంఓలని చేతన ఇంగ్లీష్ మడియం పాఠశాలలో పండుగ విలువలను తెలిపే విధంగా సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి.విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో రావడమే కాకుండా సంక్రాంతి పర్వదినం రోజు జరుపుకునే అన్ని సాంప్రదాయ కార్యక్రమాలను ప్రతిబింబిస్తు బొమ్మల కొలువు, భోగి మంటలు,బసవన్నల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, విద్యార్థులు వారి వారి పాత్రలకు తగినట్లుగా సాంప్రదాయ వేషధారణతో ఆహుతులను అలరించారు.కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, పుల్లెంల ముత్తయ్యలు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారిని



అభినందించారు.వివిధ పోటీలలో విజేతలుగా నలిచిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో నాయకులు ప్రజ్ఞాపురం రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త




స్వామి వివేకానంద యువత తోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆశయ సాధనకు నేటి యువత ముందుకు వచ్చి బాధ్యతాయుతంగా నడుచుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.గురువారం స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 కే రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.యువతతో కలిసి ఆయన 2 కే రన్‌లో పాల్గొన్నారు.కార్యక్రమంలో సిఐ శివరాంరెడ్డి, ఎస్సై బి.రామకృష్ణ,మండల యువత, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ..... ఎంపిపి బాలాజి నాయక్

అడవిదేవులపల్లి,12జనవరి,ప్రభాతవార్త:

అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రెండవవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి బాలాజి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతువేదికనందు 2వ విడత కంటివెలుగు కార్యక్రమంపై ఎంపిపి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం ఈ నెల 18నుండి ప్రారంభం అవుతుందని, కంటివెలుగు శిభిరాలకువచ్చే ప్రజలకు అన్నివిదాల సౌకర్యాలు కలిపిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సులో వైస్ ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి, గోపినాథ్, ఎంపిడివో మసూద్ షరీఫ్, మండల వైద్యాధికారి ఉపేంద్ర సర్పంచులు కొత్త




మర్రెడ్డి,కుర్ర పకీరా, బాలు నాయక్, కొండలు,పెరుమాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆలయ నిర్మాణాలకు విరాళం

నార్కట్‌పల్లి, జనవరి 12 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామంలో 5 గ్రామదేవతల ఆలయాల పునర్నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామానికి చెందిన ఉండ్ర లింగారెడ్డి కమిటి సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి రక్షణగా ఉండే గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణానికి అందరు ఆర్థికంగా హార్థికంగా సహాయ సహకారాలను అందజేయాలని కోరారు.

# 'స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తి

## ఎస్ఐ. రామ్మూర్తి

అడవిదేవులపల్లి,12జనవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్బంగా ఈజీ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువత,విద్యార్థులు స్ఫూర్తి గా తీసుకుని ఆయన బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్బాస్ అలీ, చైర్మన్



పసుపులేటి శ్రీను, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, చంద్రకళ, లలిత,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చాటిన కొండమల్లేపల్లి విద్యార్థులు

కొండమల్లేపల్లి,12జనవరి,ప్రభాతవార్త:

స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో




దేవరకొండ డివిజన్ స్థాయిలో జరిగిన కబడ్డీ ,ఖోఖో క్రీడా పోటీలు గురువారం ముగిసాయి.ఇందులో 10మండలాల నుండి 40 టీములు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.కబడ్డీ క్రీడలో కొండమల్లేపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందగా, ఖోఖోలో ద్వితీయ స్థానం లభించింది.అదేవిదంగా బాలికల విభాగంలో కబడ్డీలో తృతీయ స్థానంలో గెలుపొందారు. విద్యార్థులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల డైరెక్టర్ సౌజన్యను హెచ్ఎం. సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, సీతారాం,విద్యార్థులు పాల్గొన్నారు

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల,12జనవరి,ప్రభాతవార్త :

చిట్యాల మండల సర్వసభ్య సమావేశం గురువారం సాదాసీదాగా ముగిసింది.ఎంపిపి కొలను సునీత వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. విద్యుత్ శాఖ ఏఈ పట్ల సర్పంచులు, ఎంపిటిసిలు సమావేశంలో నిరసన తెలిపారు.మిషన్ భగీరథ నీటి పంపిణీలో అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని వారు ఆరోపించారు.ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వలేదని,ట్యాంకులను శుభ్రపరచకుండానే నీటిని వదులుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి.మర్ల అలివేలు రాంరెడ్డి, ఎంపిడివో లాజర్, డిప్యూటి తహసీల్దార్ రాగ్యానాయక్,పలు ప్రభుత్వ శాఖల అధికారులు ,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం

డిండి, జనవరి 12 ప్రభాతవార్త

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పాఠశాల కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి విద్యార్థులు బాలికల విభాగంలో ప్రథమ స్థానం, బాలుర విభాగంలో ద్వితీయ స్థానం పొంది దేవరకొండ డి ఎస్పి నాగేశ్వర్ రావు, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ విటి , డిండి మండల ఎంఈఓ సామ్యానాయక్ చేతుల మీదుగా బహుమతులు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు పాఠశాల పి ఈ టి లెనిన్ బాబు ను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు,



ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్,రాహూఫ్,రవి, శైలజ తదితరులు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంభాలు మార్చడం కోసం ఈనెల 13న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు రామాపురం రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్న ట్లు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు నేడు ఆఖరి అవకాశం

మేళ్ళచెరువు జనవరి 12 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఓపెన్ టెన్త్ కోఆర్డినేటర్లు నారపురెడ్డి, గురుస్వామి మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ దరఖాస్తులకు ఫీజు చెల్లింపుటకు శుక్రవారం మాత్రమే అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు ఉపయోగించుకోవాలని, ఫీజుతోపాటు కులధృవీకరణపత్రం, ఆధార్‌కార్డ్, గత రికార్డ్ షీట్ దరఖాస్తుకు జతచేయాలని ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని అంజలిఇంగ్లీష్ మీడియం, ప్రగతివిద్యాలయం, క్రిష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది అలక సైదిరెడ్డి, కొప్పుల భాస్కర్‌రెడ్డి, ఎలక శ్రీనివాస్, గడ్డం జగన్‌మోహన్‌రెడ్డి, కట్ట నళిని, మురారిశెట్టి రమేష్, లత, స్రవంతి, నాగలక్ష్మి, పద్మ, జానీబేగం, లుకాస్, నాగయ్య, రవీందర్‌రెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానందుని జయంతి

తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలకేంద్రంలోని మార్కెట్ యార్డ్‌నందు జయహో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరురాంప్రభు మాట్లాడుతూ భారతదేశఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందుడన్నారు. భారతదేశంలో తన గురువైన రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణమఠం, రామకృష్ణమిషన్ స్థాపించారని, ఎంతో మంది పేద విద్యార్థులకు, పేద ప్రజల కోసం తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేశాడన్నారు. యువతను ఉద్దేశించి వారిలో ధైర్యాన్ని కోల్పోవద్దని, ధైర్యమే అన్నింటికి మూలం, యువత దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జయహో సేవా సంస్థ సభ్యులు మహేష్, ప్రకాశ్‌యాదవ్, ఉపేంద్రాచారి, గణేష్, అశోక్, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, ఎల్సోజు చంటి, పాలబిందెల ఉపేందర్, మహేష్, పరుశురాం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు శ్రీవాణి అధినేత చేయూత

నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త



నేరేడుచర్లలో ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం ఏర్పాటుకు శ్రీవాణి స్కూల్ అధినేత కొణతం సీతారాంరెడ్డి చేయూతనివ్వగా గురువారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత అందుబాటులో ఉండటం కోసం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం అవసరం ఉన్నందున స్థానిక ఆరోగ్యకేంద్రం అవసరమని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియంపాఠశాల అధినేత కొణతం సీతారాంరెడ్డిని సంప్రదించగా ఆయన వెంటనే పాఠశాల ఆవరణలోని ఒక గదిని కేటాయించగా నేడు ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది సీతారాంరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పున్నానాగిని, సూపర్‌వైజర్లు శ్యామసుందర్‌రెడ్డి జయమ్మ, ఆప్తాల్మజిస్ట్ రేపాల జగన్, సిబ్బంది జిఎం నరసయ్య, రేణుక, సునీత, ఆశ వర్కర్లు సీత, తులసి, పావని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యునిగా పారేపల్లి

నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త



సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడిగా నేరేడుచర్లకు చెందిన పారేపల్లి శేఖర్‌రావును గురువారం సూర్యాపేటలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటి సమావేశంలో ఎన్నుకున్నారు. శేఖర్‌రావు గతంలో నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయితీ ఉపసర్పంచ్‌గా, మండలపరిషత్ అధ్యక్షునిగా, ప్రజాప్రతినిధిగా పని చేయడమే గాకుండా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడిగా, సిఐటియు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా బాధ్యునిగా పని చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రావు మాట్లాడుతూ సిపిఎంపార్టీ అభివృద్ధికి, ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల సిపిఎం ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నేరేడుచర్లటౌన్ జనవరి 12 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీవాణి పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పి యువతకు ఆదర్శప్రాయుడిగా నిలిచాడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు.

## బైక్ ఢీకొని చిన్నారికి గాయాలు

పెన్‌పహాడ్, జనవరి 12, ప్రభాతవార్త:

రోడ్డు దాటుతున్న చిన్నారికి బైక్ ఢీ కొని గాయాలైన సంఘటన మండల పరిధిలోని జానారెడ్డి నగర్‌లో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం జానారెడ్డి నగర్ గ్రామానికి చెందిన గ్రీష్మ ప్రియ 7 సంవత్సరాలు గురువారం మధ్యాహ్నం సమయంలో రోడ్డు దాటుతూ ఉండగా సూర్యాపేట వైపు వెళ్తున్న బైక్ అతి వేగంతో వచ్చి గ్రీష్మ ప్రియను ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం నిమిత్తం చిన్నారిని హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతుంది గ్రీష్మ నానమ్మ భూక్య మాలి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దళితబంధు షాపులను పరిశీలిస్తున్న జిల్లా ఈడి

తిరుమలగిరి జనవరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలో, మున్సిపాల్టీకేంద్రంలో దళితబంధు కింద మంజూరైన షాపులను గురువారం ఎస్సీకార్పోరేషన్ ఈడి శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు రూ.10లక్షల తో ఆర్థికంగా ఎదగడానికి యూనిట్లు మంజూరు చేసిందని చెప్పారు. మంజూరైన యూనిట్లను దళితులువినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఆమె వెంట మున్సిపాల్టీ కమీషన్ దండు శ్రీను తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సంకినేని

పెన్‌పహాడ్, జనవరి 12, ప్రభాతవార్త:



బిజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెన్ను రమణారెడ్డి నానమ్మ చెన్ను కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల అధ్యక్షులు పోకల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జెల వెంకట రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్, పల్స మల్సూర్‌గౌడ్, చెన్న శిఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

హుజూర్‌నగర్ జనవరి 12 ప్రభాతవార్త

భారతదేశానికి మార్గదర్శి స్వామి వివేకానంద అని వివేకానంద విగ్రహ కమిటి అధ్యక్షులు పశ్య శ్రీనివాసరెడ్డి, సిలరామలింగారెడ్డిలు అన్నారు. గురువారం స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి లక్ష్మీ నర్సింహారావు వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ సంస్కృతిని చాటిన మహనీయుడన్నారు. నేటి యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. యువత సంస్కృతి సాంప్రదాయాలను ఆచరించి ఆదరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సాముల శివారెడ్డి, గజ్జిప్రభాకర్, కుక్కడపు రామ్మోహన్‌రావు, గెల్లి అప్పారావు, గుండా రమేష్, పొట్టుమత్తు దయానంద్, అంకతి అప్పయ్య, తన్నీరు మల్లికార్జున్‌రావు, గొట్టె రామయ్య, ఊరె వెంకయ్య, మన్నెం బాల్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ఎల్లావుల రాములు, పాలకూరి బాబు, ఏఎస్‌ఐ కట్ట వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హోటల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

నల్లగొండ,ప్రతినిధి,12జనవరి,ప్రభాతవార్త:



మిర్యాలగూడ మండల కేంద్రంలో గల రిలయన్స్ మార్టులో ఫిర్యాదు మేరకు యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పి. స్వాతి గురువారం తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలోని ఒక ప్రముఖ హోటల్‌లో తనిఖీలు చేపట్టి అనుమానిత ఆహార శాంపిల్ సేకరించి నోటీసులు జారీ చేశారు. ఎవరైనా కల్తీ ఆహార పదార్థాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పీ



దేవరకొండ,12జనవరి,ప్రభాతవార్త:

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని దేవరకొండ పట్టణం లోని పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో డివిజన్ స్థాయి కబడ్డీ,ఖోఖో, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో క్రీడలు భాగం చేసుకోవాలని అన్నారు.సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి ఉరుకులు పరుగుల జీవితంలో క్రీడలు ఆడటం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు.

## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన బిల్యానాయక్

పెద్దఅడిశర్లపల్లి,12జనవరి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని బూడిదగట్టు తండాలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు.మొదటి బహుమతికి సంబందించి 25వేల రూపా యలు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరేందర్, ఎంపిటిసి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య, మాజి సర్పంచ్ నాగయ్య, ద్వితీయ బహుమతి దాత హనుమంతు, రఘునాయక్ , అమర్‌నాథ్‌గౌడ్, మోతీలాల్, హరినాయక్, సుభాష్ నాయక్, రవి, జనార్ధన్, హనుము, ఆంజనేయులు , సిరి, రాజు, మహేష్; శ్రీను, సాయి, జీవన్, నాగార్జున, జయపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు

రాజాపేట, జనవరి 12, ప్రభాతవార్త:

రాజాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పీపుల్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మహేందర్‌రెడ్డి సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తు తరుణంలో బారతీయ యువతీ యువకులకు అదేవిధంగా ప్రపంచ యువనికపై జీవన విధానం, జీవిత సత్యాలు మనందరికి ఆమోదయోగ్యమని, ఆచరణీయమని ఉద్ఘాటించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజాపేట మండలం వ్యవసాయ అధికారిని శ్రీమతి మాదవి



మాట్లాడుతూ వ్యవసాయం చేయడం చిన్నచూపు కాదని అది ప్రపంచానికి అన్నం పెట్టే అత్యున్నతమైన వృత్తి అన్నారు. అలాగే పీఎఫ్ఐ ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు కందాడ రోహిణి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రస్తుత కాలంలో భారతీయ యువత ప్రపంచం లోని వివిధ ప్రఖ్యాత సంస్థలకు ముఖ్యకార్యనిర్వహణ అధికారులుగా పనిచేస్తున్న శుభ సందర్భంలో మిగతా యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గవ్వల రాములు, సట్టు జయంత, చిందం మహేష్, ఇప్ప సంజీవుల, దుదుక జానయ్య, పెద్దపురం రాదిక, బాతెట్టి విష్ణు, జక్కుల ప్రభాకర్, పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

### -రూరల్ సిఐ సత్యనారాయణ

మాడ్గులపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

వివేకానందుని జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సామాజిక మార్పుకోసం కృషి చేయాలని మిర్యాలగూడ రూరల్ సిఐ సత్య నారాయణ అన్నారు. గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మాడ్గులపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై యువత ప్రభావం అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.



విద్యతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టమైనప్పటికి విద్యను ఇష్టంగా చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నర్సింహులు, కైగూరి నరేష్, ఏఎస్ఐ యాదగిరి, సిబ్బంది రమేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య ప్రభాకరుడు సాహితీ పిపాసి అలిశెట్టి ప్రభాకర్

వేములపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:



నిత్య ప్రభాకరుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి వేడుకలను గురువారం వేములపల్లి మండలం రావులపెంట జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మంగళ మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల చైతన్యం కోసం కృషి చేసిన సాహిత్య ప్రభాకరుడు అలిశెట్టి అన్నారు. బీదరికంలో మగ్గుతూ జీవితం కోసం ఫోటోగ్రాఫర్‌గా జీవిక కోసం కవిగా హైద్రాబాద్ నగర జీవితాన్ని సిటీలైఫ్‌లో వివరించిన సృజనశీలి, సాహితీ పిపాసి అలిశెట్టి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్య, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు నల్లమేకల వెంకయ్య, ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, విజయనిర్మల, నాగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాము మృతి బాధాకరం

### ... బిల్యా నాయక్

పెద్దఅడిశర్లపల్లి,12జనవరి, ప్రభాతవార్త:



మండల ఆర్ఎంపి డాక్టర్ల సంఘం అధ్యక్షుడు జి.భీమనపల్లి గ్రామవాసి తలారి రాము మరణం చాలా బాదాకరమని టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ అన్నారు.గురువారం రాము పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం బిల్యానాయక్ మాట్లాడుతూ రాము ప్రజలకు అందించిన వైద్య సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా అమర్‌నాథ్‌గౌడ్ హరి నాయక్, మోతీలాల్‌నాయక్, మహేష్, జయపాల్ నాయక్, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## ముస్లీం మనోభావాలను గౌరవించాలి

### -జడ్పీటిసి పుల్లెంల సైదులు

మాడ్గులపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:



మండలంలోని కన్నెకల్ గ్రామంలో హిందువులు, ముస్లీం సోదరులు కలిసి మత సామరస్యానికి ప్రతీకగా సోదరభావంతో పీర్ల పండుగ నిర్వహించే పవిత్రమైన పీర్లకొట్టం స్థలంలో గ్రామీణ క్రీడా మైదానం ఏర్పాటు చేయాలనే ఆలోచనపై పునరాలోచించాలని జడ్పీటిసి పుల్లెంల సైదులు అన్నారు. ప్లేగ్రౌండ్ కొరకు, అధికారులు తీసుకుంటున్నారు. ముస్లీంల పవిత్రంగా భావించే పీర్ల పండుగ నిర్వహించే స్థలాన్ని ముస్లీం మైనార్టీలకు అందజేసి ముస్లీం మనోభావాలను గౌరవించాలని కోరుతూ జడ్పీటిసి పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ ఎదుళ్ల అర్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నెకల్ గ్రామానికి చెందిన ముస్లీం మైనార్టీ సోదరులు, ఇస్మాయిల్, ఖాలీల్, సయ్యద్, మాజిద్, సలీం, జానీ, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో వివేకానందుని విగ్రహం వద్ద జయంతి వేడుకలు

రాజాపేట, జనవరి 12, ప్రభాతవార్త:

రాజాపేటలో స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి, వివేకానందుని అడుగుజాడల్లో యువత నడవాలని సూచించారు.



# కంటి వెలుగును విజయవంతం చేయాలి

కట్టంగూర్, జనవరి 12, ప్రభాతవార్త

తెలంగాణలో కంటి సమస్యలతో, అంధత్వంతో బాధపడుతున్న ప్రజలకు వెలుగు ద్వారా కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందిండం ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు రూపకల్పన చేశారని కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ప్రజాప్రతినిధులు , అధికారులకు కంటి? వెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం మంచి ఫలితాలు వచ్చాయని.. ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హైద్రాబాద్ నుండి కంటివెలుగు కార్యక్రమాన్ని పా్రంభిస్తారని తెలిపారు. వంద రోజుల్లో కార్యక్రమం పూర్తి చేసి అవసరమైనవారికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ చరితలోనే కంటివెలుగు కార్యక్రమం అద్భుతమని వెల్లడించారు. అందరూ సమన్వయంతో ఈకార్యక్రమం నిర్వహణ చేపట్టి ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమ షెడ్యూల్ ప్రజా ప్రతినిధులకు అందజేశారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించిన




అనంతరం అయింట్మెంట్, ఐ డ్రాప్స్, మందులు అందించడం. జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి తరాల బలరాం వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు ఎంపీడీవో పోరిల సునీత తాసిల్దార్ దేశీయ నాయక్ , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# విజేతలను తెలంగాణ అభినందించిన జడ్పిటిసి

కట్టంగూర్ ,జనవరి 12 ప్రభాతవార్త

చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి నకిరేకల్ మినీ స్టేడియంలో జరిగిన కబడ్డీ పోటీలలో బాలికల విభాగములలో ప్రథమ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ బాలికలను కట్టంగూర్ జడ్పిటిసి తరాల బలరామ్ అ బి ,నందిం చారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రీడాకారులు అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన విజేతలైన బాలికలకు పదివేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందించారు. కట్టంగూరు పాఠశాల నియోజకవర్గం జరిగిన పోటీలలో గెలుపొందడం చాలా హర్షణీయమని మొత్తం కట్టంగూరు మండలానికి మంచి పేరును గుర్తింపును తీసుకువచ్చారని వారి కృషి వారి క్రీడా స్ఫూర్తినిఅభినందించారు. మున్ముందు జిల్లా రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో కూడా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు అల్పాహారం స్నాక్స్ ను అందజేయాలని దానికి అయ్యే ఖర్చును తాను



భరిస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం. నాగయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.జ్యోతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

డిండి, జనవరి 12 ప్రభాతవార్త

టి యు డబ్ల్యూ జె హెచ్ -143 మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బల్మూరి సైదులు ప్రధాన కార్యదర్శిగా కటికర్ల లింగమయ్య ఎన్నిక అయినందువల్ల మండల కేంద్రంలోని గంగాభవాని దేవాలయం వద్ద బుధవారం రోజున ముదిరాజ్ సంఘం తరఫున ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మరియు బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీనివాసులు ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజులు విద్యాపరంగా, రాజకీయపరంగా చైతన్య పరంగా ఎదగాలని ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడంతో మన జాతి ముందుకు పోతుంది జాతి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం వెంకటేష్ ముదిరాజ్, సంఘం ప్రధాన కార్యదర్శిగా పొలం శ్రీనివాసులు ముదిరాజ్, కటికర్ల కరుణాకర్ ముదిరాజ్ , తవిటి సుధాకర్ ముదిరాజ్, పుట్ట తిరుపతయ్య ముదిరాజ్, గిరమోని శ్రీను ముదిరాజ్, బల్మూరి సాయి



ముదిరాజ్, పొలం ఈశ్వరయ్య ముదిరాజ్ , బలుముల ప్రేమ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా క్యాలెండర్ అవిష్కరణ

త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో బంజారా అఫీషియల్ క్యాలెండర్ -2023ను గురువారం జడ్పిటిసి భారతిభాస ్కర్నాయక్ అవిష ్కరించారు. ఈ సందర్భంగా అమె మాటా ్లడుతూ ఈ సందర్భంగా అమె మాటా ్లడుతూ బంజారా ఉద్యోగుల సంఘం అధ ్వర్యంలో బంజారాలలో ్లని వివిధ తెగల వారికి ఉపయోగపడే గోత్రనామాలు, పండుగలు, ఉత ్సవాల ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. బంజారా సంస్కృ ్కతిని వెలుగులోకి తెచి ్చన సంత్‌సేవాలాల్ చిత్రపటానికి క్యాలెండర్‌లో ప్రాధాన్యత ఇవ ్వడం హర ్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, అంజమ్మ, మకా ్లనాయక్, ఎంఎన్‌సా ్వమి, దశరథనాయక్, శ్రీదేవి, శ్రీనివాస్,

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

పెద్దఅడిశర్లపల్లి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను గురువారం నాడు మండలంలోని యువకులు, విద్యావంతులు, ప్రజలు ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్వామి వివేకనంద విగ్రహాన్నికి ఆ సంఘం అధ్యక్షులు కర్నాటి అంజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ యాదగిరి, ఫీల్డ్ ఆఫీసర్ సతీష్, శ్రీను, నాగేష్, వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, యాదగిరి, నాగార్జునచారి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

డిండి , జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద 160 వ జయంతి సందర్భంగా డిండి మండల కేంద్రం లో స్థానిక చౌరస్తా లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిండి మండల కేంద్రంలో నెహ్రూ యువక కేంద్ర నల్గొండ వారి సౌజన్యం తో 2 రోజులు గా నిర్వహిస్తున్న క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థుల కు స్థానిక ఇ ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బహుమతులు మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ నగర సంగచాలక్ తాటిషెట్టి సుదర్శన్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారత జాతి బానిసత్వంలో బందీ అయివుంటే నిరాశ, నిస్పృహ లో యువత విశ్వాసం కోల్పోయి ఉంటేమనమంతా సింహం లాంటి వారసులము అని గత వైభవ చరిత్ర మరిచి గొర్రెల్లా బతుకుతుంటేస్వతంత్రం కోల్పోయి స్వదర్మాన్ని కోల్పోతే మన సంస్కృతి మన వాళ్ళపై దాడులు చేస్తుంటేఉగ్గుపాలతో పోసిన ఆత్మవిశ్వాసంతో తను తిరగని ఊరు లేదు వాడ లేదు యువతలో విస్వాసము నింపడమే ఊపిరిగా భావించి ఉక్కునరాలై ఇనుప కండరాలై వజ్రసంకల్పమేన లక్ష్యం తొ తన శక్తినంతా కూడదీసుకుని ఒక అచంచల దేశభక్తుడు భరతమంతా ఆత్మవిస్వాసన్ని నింపి తెల్లోడిని తరిమి తన్నే బలాన్ని నింపిన వీరుడు కోటానుకోట్ల భారతీయుల భానిసా మనస్తత్వాన్ని తొలగించి ప్రతీ హ్రుదిలో దేశభక్తిని పరిమలింప చేసి భరతమాత సంకెళ్ళు తేన్చేలా, మన శక్తిని చరిత్రను ప్రపంచ పటాన గర్వంగా ఎలుగెత్తి చెప్పిన ఘనుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఎ.టి.కృష్ణ, రాష్ట్ర నాయకులు కెతావత్ లాలూ నాయక్. ఎంపీటీసీ ఏ.టి. రాధిక, ఎలకుర్తి రమేష్, సంతోష్ చారి, గాయాల రాఘవేంద్ర, నెహ్రూ యువ కేంద్ర నల్గొండ జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ , కొండా నాయక్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ . మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కరునాకర్ రెడ్డి. పెంటావతి. రెణయ. శ్రీనివాస్.పాల్గొన్నారు.

# బంజారా క్యాలెండర్ అవిష్కరణ

త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో బంజారా అఫీషియల్ క్యాలెండర్ -2023ను గురువారం జడ్పిటిసి భారతిభాస ్కర్నాయక్ అవిష ్కరించారు. ఈ సందర్భంగా అమె మాటా ్లడుతూ ఈ సందర్భంగా అమె మాటా ్లడుతూ బంజారా ఉద్యోగుల సంఘం అధ ్వర్యంలో బంజారాలలో ్లని వివిధ తెగల వారికి ఉపయోగపడే గోత్రనామాలు, పండుగలు, ఉత ్సవాల ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. బంజారా సంస్కృ ్కతిని వెలుగులోకి తెచి ్చన సంత్‌సేవాలాల్ చిత్రపటానికి క్యాలెండర్‌లో ప్రాధాన్యత ఇవ ్వడం హర ్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, అంజమ్మ, మకా ్లనాయక్, ఎంఎన్‌సా ్వమి, దశరథనాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గా ్గమల్లే ్శ ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన రంగవల్లులు

త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త

సంక్రాంతి పర ్వదినాన్ని పురస ్కరించుకొని గురువారం సా ్థనిక లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస ్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రిని ్సపాల్ కందిమళ్ల దామోదర్ అధ ్వర్యంలో నిర ్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో విద్యార్థులు రంగురంగుల ముగ్గ ్గులతో రంగవల్లు ్లలు వేసి సంక్రాంతి సంబరాలో ్ల భాగంగా ఏరా ్పటు చేసిన రంగవలు ్లలో ్ల ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరసా ్పండెంట్ వెంకట్‌రెడ్డి , ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై మండల సభలో గరం గరం..

*కట్టంగూర్ జనవరి 12 ప్రభాతవార్త*

మండలం సర్వసభ్య సమావేశంలో విద్యుత్ శాఖ అధికారుల యొక్క నిర్లక్ష్యంపై వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు గ్రామాలపై విద్యుత్ సమస్య పట్ల ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న అధికారులని పై చర్య తీసుకోవాలని కోరగా కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య వివిధ శాఖ అధికారుల పైన సీరియస్ అయినారు . ఈ మేరకు గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అనేక గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉందని కొన్ని స్తంభాలు కావాలని చెప్పి సర్పంచులు కోరగా స్తంభానికి ఒకటికి 3000 రూపాయలు ఇస్తే తప్ప స్తంభాలు లభ్యం కావాలని చెప్పి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినటువంటి విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. నెలసరి వచ్చేసరికి విద్యుత్తు బకాయిలు వసూలు చేసే సందర్భంలో ఒత్తిడి చేసి బిల్లులు వసూల్ చేస్తారు తప్ప విద్యుత్ సమస్య



పట్టిఉందని అధికారులకు ఫోన్ చేసి మాట్లాడితే లైన్మెన్ పై చెప్తే లైన్మెన్ రకరకాలుగా సమాధానాలు ఇస్తూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచులు సభా దృష్టికి తీసుకువచ్చారు. అధికారిపై మండల అధికారులను తీవ్రంగా ప్రశ్నించాడు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఇంకొకసారి జరిగితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలియపరుస్తూ అధికారుల తీరుపై మండిపడ్డారు. అదే విధంగా వివిధ గ్రామాలలో నీటిపారుదలకు సంబంధించిన నీటిపారుదల సంబంధించిన ఇరిగేషన్ అధికారుల చెరువులపట్ల జరుగుతున్నటువంటి నిర్లక్ష్యంపై వారి దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకోవట్లేదని నిర్లక్ష్యంగా సమాధానం చేస్తూ వ్యవహరిస్తున్న తీరని ప్రజా ప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వ్యవహరించకుండా తగిన ఏర్పాటు చర్యలు తీసుకొవలని సూచించారు ఈ సమావేశంలో జడ్పిటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి ఎంపీడీవో పొరెండ్ల సునీత , ఎమ్మార్వో దేశ్యానాయక్, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు సమన్వయంగా పనిచేయాలి

### -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 12 ప్రభాతవార్త*



ప్రభుత్వం వివిధ పథకాల కింద అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామంలో స్థానిక అధికారులతో సమస్యలపై అధ్యయనం చేసేందుకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామంలో నెలకొన్న మంచినీటి ఎద్దడి తదితర సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి రక్షిత తాగునీరందించే ట్యాంక్‌లను శుభ్రం చేయడంతో పాటు నీటి వృదాను అరికట్టేందుకు అవసరమున్న చోట నల్లాలను ఏర్పాటు చేయాలన్నారు. వృదా నీరు పోయేందుకు మురికాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వాములుకావాలన్నారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, ఎంపిటిసి సుజాతసురేష్, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, సైదులు, శైలజా, శ్రీకాంత్, జగదీష్, విజయ్, శ్రీను, శివ, వెంకటసూర్య, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల అధ్వర్యంలో బిఎల్ఆర్‌కు ఘనసన్మానం

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త*



పులిమేడు ఆశ్రమ అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొని స్వాములకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆశ్రమం గురుస్వామి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నియోజవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ఉచిత సేవా కార్యక్రమాలు చేస్తున్న బిఎల్‌ఆర్‌కి పుష్పాబిషేకం జరిపి కృతజ్ఞతలు తెలిపిన ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గోదాం జానకిరాంరెడ్డి, కిషోర్‌రెడ్డి, డప్ప శ్రీనివాస్, యాదిరెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, రవినాయక్, నాగలక్ష్మి, నాయకులు బల్గూరి శ్రీనివాస్, ఇంద్ర, వెంకటకృష్ణ, కాశయ్య, నాగరాజు, ఫర్వేజ్‌ఖాన్, ఇమ్రాన్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయ్‌పూలే అవార్డు గ్రహీత కల్పనకు ఘన సన్మానం

*మిర్యాలగూడ క్రైం,జనవరి 12 ప్రభాతవార*



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఇటీవల నిర్వహించిన బిసి మహిళ సంఘాల అధ్వర్యంలో సావిత్రిబాయ్‌పూలే అవార్డు అందుకున్న అర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తుమురుగోటి కల్పనని గురువారం అర్డీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిధిగా హాజరైన డిఎఓ రాధ, బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్‌లు మాట్లాడుతూ వృత్తి నిబద్ధతతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందన్నారు. సావిత్రిబాయ్‌పూలే పేరిట మహిళలకు అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, సావిత్రిబాయ్‌పూలే బడుగు బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిందని, అమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా సైదులుముదిరాజ్, పసుల కాశీయాదవ్, పి.కల్పన, సయ్యద్ జమాల్, జూనియర్ అసిస్టెంట్ మౌలానా, రాములమ్మ, సుజాత, హారిక, అకిల్, రాజేష్, సత్య, యాకూబ్, బిక్షం, సాత్వి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత విద్యా, క్రీడా సేవా రంగాల్లో చైతన్యం కావాలి

### -మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, జనవరి 12 ప్రభాతవార్త*



స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత విద్యా క్రీడా సేవా రంగాల్లో చైతన్యం కావాలని మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం వివేకానంద 160వ జయంతి యువజన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ అధ్వర్యంలో టూకే రన్ నిర్వహించారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫర్ రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులు పోటీలో పాల్గొనగా ప్రతిభచూపిన వారికి బహుమతులను డిఎస్‌పి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నర్సింహగౌడ్, ముత్యాల రాంమూర్తి, రవికుమార్,శ్రీనివాస్, నరేష్,ఎఎస్ఐ ఉమాపతి, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు, రైటర్ రాజాంనాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాదవ సంఘం క్యాలెండర్ అవిష్కరణ

*మిర్యాలగూడ క్రైం, జనవరి 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో అకిలభారత యాదవ సంఘం 2023 క్యాలెండర్‌ను స్థానిక యాదవ సంఘం భవనంలో ఈనెల 13న ఉదయం 10గంటలకు అవిష్కరించనున్నట్లు యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సర్నాల వెంకన్నయాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు. గురువారం వారు స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ యాదవ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు జంగా లక్ష్మణ్‌యాదవ్ అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, గొర్రెలమేకల పెంపకందారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్, యాదవ విద్యావంతులవేదిక రాష్ట్ర కో-అర్డినేటర్ డాక్టర్ బట్టు రమాదేవివెంకట్‌యాదవ్‌లు అవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని యాదవ బంధువులు, రాజకీయ, ప్రముఖులు, యువజన సంఘాల నాయకులు హాజరుకావాలన్నారు. చీ

## పార్టీ పటిష్టతకు కృషి చేస్తా: వెంకట్‌రెడ్డి

*త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త*



కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి సహకారంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని త్రిపురారం గ్రామశాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయనను రెండవసారి గ్రామశాఖ అధ్యక్షులుగా నియమించడం అభినందనీయమన్నారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా వలసాని సైదులుయాదవ్‌తో పాటు పలు అనుబంధ సంఘాల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అలంపల్లి జానయ్య, పిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానంద స్ఫూర్తితో సామాజిక బాధ్యత కలిగియుండాలి

### -మిర్యాలగూడ టూటౌన్ సిఐ సురేష్

*మిర్యాలగూడ క్రైం, జనవరి 12 ప్రభాతవార్త*

యువత వివేకానంద స్ఫూర్తితో సామాజిక బాధ్యత కలిగి ఉండాలని మిర్యాలగూడ టూటౌన్ సిఐ సురేష్ అన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని టూటౌన్ సిఐ నిగిడాల సురేష్ అధ్వర్యంలో పట్టణంలోని ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్‌బాబు, నక్కా శంకర్, నాయిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసి చైర్మన్ చంద్రారెడ్డికి సన్మానం

*త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి ఇటీవల నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులు కావడంతో అయనకు పలు ప్రజాసంఘాలు, యువజన సంఘాల అధ్వర్యంలో అభినందనలు వెల్లువెత్తున్నాయి. గురువారం బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మి అధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులు పూలమాలలు శాలువాలతో చంద్రారెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పడిశెల మంగమ్మ, విఓ పడిశెల చంద్రకళ, సరిత, లక్ష్మమ్మ, నాగమ్మ, బీజనాబి, కళమ్మ, లక్ష్మి, రాజ్యలక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటుకు సహకరించాలి

*త్రిపురారం, జనవరి 12 ప్రభాతవార్త*

మిర్యాలగూడలో రాజకీయ చైతన్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో ఉందని, ఈ ప్రాంతం జిల్లా ఏర్పాటు అయితే మరింత అభివృద్ధి సాధించవచ్చునని జిల్లా సాధన సమితి నాయకులు మురళీయాదవ్, సామాజికవేత్త జ్వాల వెంకటేశ్వర్లులు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏరాటు చేసిన సమావేశంలో జిల్లా ఏరాటు అవశ్యకతను వివరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ కందిమళ్ల దామోదర్, ఉపాధ్యాయులు వెంకట్, నరేష్, క్రాంతి, అనంతలక్ష్మి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మందకొడిగా 'మన బడి' పనులు

**శాలిగౌరారం, జనవరి 12 ప్రభాతవార్త**

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఫిబ్రవరిలో మన ఊరు - మన బడి కార్యక్రమం చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో 517 పాఠశాలలను గుర్తించారు. రూ. 119 కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కానీ కేవలం సుమారు రూ.1 3 కోట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. మొదలైన నిర్మాణ పనులు కూడా నెలల తరబడి నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో విద్యార్థులు అసౌకర్యాల నడుమ కాలం వెల్లదీస్తున్నారు. జిల్లాలో 1483 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా తొలి విడతలో 517 పాఠశాలలను ఎంపిక చేశారు. రూ. 30 లక్షలలోపు వ్యయం అయ్యే పాఠశాలలు 437, రూ. 30 లక్షలకు పైగా వ్యయం అయ్యే పాఠశాలలు 80గా విభజించి నిధులు కేటాయించారు. గతేడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జూన్ మొదటి వారం నాటికి పనులు పూర్తి చేయాలని భావించారు. అందుకు అనుగుణంగా మార్చిలోనే పలుచోట్ల యుద్ధప్రాతిపదికన పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విద్యాశాఖ అధికారులు శంఖుస్థాపన చేశారు. సాంకేతిక కారణాలతో పలుచోట్ల పనులు ప్రారంభం కాలేదు. ప్రాధాన్యతాక్రమంలో తొలి విడతలో పనులు పూర్తి చేయించేలా పర్యవేక్షణ పెంచుతామని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మన ఊరు - మన బడిలో భాగంగా మొదటి విడతలో మౌళిక వసతులు, సదుపాయాలు అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్, మూత్రశాలలు, మరుగుదొడ్లు, విద్యుదీకరణ పనులు, పెయింటింగ్, వాటర్ సంపులు, హ్యాండ్ వాష్, కిచెన్ షెడ్లు ఇలా మొత్తం 12 రకాలైన అంశాల్లో పనులు చేపట్టేందుకు గాను రూ. 119 కోట్లు ప్రతిపాదనలు చేయగా ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 31 కోట్లు ప్రతిపాదించారు. మొత్తం రూ. 119 కోట్లు ప్రతిపాదనలు రూపొందించినా కేవలం రూ. 13 కోట్లు మాత్రమే మంజూరు చేశారు. ఇప్పటి వరకు జిల్లాలలో 8 పాఠశాలల్లో పనులు పూర్తి



అయ్యాయి. 449 పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. 60 పాఠశాలల్లో ఇంకా పనులు ప్రారంభించలేదని అధికారులు చెబుతున్నారు. ఈ జాప్యానికి ప్రధాన కారణం నిధుల లేమి. దీంతో పాటు గ్రామాల్లో విద్యా కమిటీ చైర్మన్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. నిర్మాణ పనులు తాము చేస్తే నిధులు వస్తాయో రావో అనే సందేహంతో చాలా చోట్ల ప్రారంభించ లేదు. రూ. 30 లక్షలకు పైగా ఖర్చు చేసే పనులకు టెండర్లు పిలిచినా ఎంపికైన గుత్తేదారులు కొన్ని చోట్ల నిధుల విడుదలపై సందేహంతో ముందుకు రావడం లేదు. పాఠశాల తరగతులు జరుగుతున్న సమయాల్లో పనులు చేయాలంటే విద్యార్థులు ఉంటారనే కారణంగా సెలవు రోజుల్లోనే ఎక్కువ శాతం పనులు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. రాజకీయ కారణాలతో సైతం పలుచోట్ల పనులు ప్రారంభం కాలేదు. కొన్ని ప్రాంతాలలో అధికార పార్టీ నాయకలు మేము చేస్తామని పోటీపడి ఎవ్వరూ చేయకుండా పనులు ప్రారంభానికి నోచుకోని పరిస్థితి నెలకొంది.

## విద్యార్థులకు రామాయణం మహాభారత గాథలు వినిపించాలి




జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

తుంగతుర్తి, జనవరి 12, ప్రభాతవార్త: బాల్యం నుంచే రామాయణం మహాభారత గాథలు విద్యార్థులకు వినిపించడం వల్ల విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడంతో పాటు మంచి లక్షణాలు ఏర్పడతాయని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పీ నాగభూషణ, సీఐలు నాగార్జున గౌడ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రాజేష్, ఎస్ఐలు డానియల్, ప్రసాద్, శివకుమార్, వెంకన్నతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:**

స్వామి వివేకానందుని జీవితం యువతకు అదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్, డీఎస్‌పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన స్వామి వివేకానందుని 160వ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అ ధ్యాత్మిక గురువు, భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి వ్యక్తి స్వామివివేకానందుడని కొ ని యాడారు. అనంతరం హాలియా పో లీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ హు మ తులను అందజేశారు. కార్యక్రమంలో సీఐ గాంధీనాయక్, అయా మండలాల ఎస్.ఐలు క్రాంతికుమార్, శోభన్‌బాబు, జువ్వాజి వెంకటేశ్వర్లు, మలిగిరెడ్డి లింగారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు



వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, డొనిమిక్, రావుల లింగయ్య, చాపల సైదులు, రవినాయక్, పిడిగం నాగయ్య, మెరుగు రామలింగయ్య, ఎన్నమల్ల సత్యం, వెలుగు రవి, సురభి రాంబాబు, దొరేపల్లి వెంకన్న, బందిలి పెదసైదులు తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా నిత్యావసర సరుకుల పంపిణీః వివేకానందుని జయంతి సందర్భంగా అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నామిరెడ్డి సులోచన సహాయంతో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం దళిత, గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, మందా సైదులురావుగౌతమ్, కేతావత్ చంద్రకళ, కిరణ్, సులోచన, జేరిపోతుల లక్ష్మి, మల్లీక, కొట్టాల శ్రీనివాస్, పేరూరు మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం యువతకు అదర్శం: ఎమ్మెల్యే, డీఎస్‌పీ



**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 12:**

స్వామి వివేకానందుని జీవితం యువతకు అదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్, డీఎస్‌పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన స్వామి వివేకానందుని 160వ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధ్యాత్మిక గురువు, భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి వ్యక్తి స్వామివివేకానందుడని కొనియాడారు. అనంతరం హాలియా పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సీఐ గాంధీనాయక్, అయా మండలాల ఎస్.ఐలు క్రాంతికుమార్, శోభన్‌బాబు, జువ్వాజి వెంకటేశ్వర్లు, మలిగిరెడ్డి లింగారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, డొనిమిక్, రావుల లింగయ్య, చాపల సైదులు, రవినాయక్, పిడిగం నాగయ్య, మెరుగు రామలింగయ్య, ఎన్నమల్ల సత్యం, వెలుగు రవి, సురభి రాంబాబు, దొరేపల్లి వెంకన్న, బందిలి పెదసైదులు తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా నిత్యావసర సరుకుల పంపిణీః వివేకానందుని జయంతి సందర్భంగా అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నామిరెడ్డి సులోచన సహాయంతో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం దళిత, గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, మందా సైదులురావుగౌతమ్, కేతావత్ చంద్రకళ, కిరణ్, సులోచన, జేరిపోతుల లక్ష్మి, మల్లీక, కొట్టాల శ్రీనివాస్, పేరూరు మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.



## నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపడం నేరం

**చౌటుప్పల్, జనవరి 12 ప్రభాతవార్త**



నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే మోటార్ వాహణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపి నారాయణరెడ్డి అన్నారు. నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడుపుతున్న వాహనాలపై గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 40 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడుపరాదన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎసిపి ఉదయ్‌రెడ్డి, సిఐ మల్లికార్జున్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## యాదాద్రికి రానున్న నలుగురు సీఎంలు

**యాదగిరిగుట్ట, జనవరి 12, ప్రభాతవార్త:**



ఈ నెల 18వ, తేదీన యాదాద్రి శ్రీలక్ష్మినరసింహ స్వామిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మరో ముగ్గురు ముఖ్యమంత్రులు మరో మాజీ ముఖమంత్రి దర్శించుకొనున్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా 18వ, తేదీ ఉయదం హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు చేరుకొని శ్రీ స్వామివారి దర్శనం అనంతరం ఖమ్మంకు వెళ్లనున్నారు. డిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, భగవంతు మాన్, పిన్నరై విజయన్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ యాదాద్రిని దర్శించుకొనున్నారు. ఈ నెల 17వ, తేదీ రాత్రి వారు హైదరాబాద్‌కు చేరుకొని బస చేస్తారు. 18వ తేదీ ఖమ్మం టీఆర్ఎస్ బహిరంగ సభకు బయలుదేరుతారు.